K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground,
Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 214, పేజీలు - 09

ఆదివారం, నవంబర్ 5, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## ఖమ్మం తెలంగాణ ఎన్నికలకు
# గుమ్మంగా మారనుందా.?

- ఇక్కడ గెలిస్తే.. తెలంగాణ వారిదే



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. కాంగ్రెస్‌తో వామపక్షాలు జట్టు కట్టే పరిస్థితి కనిపిస్తోంది. బీజేపీ జనసేన సీట్ల షేరింగ్ చివరి దశకు వచ్చింది. ఒంటరిగా బరిలోకి దిగిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. దీంతో ఈసారి త్రిముఖపోరు అన్న విషయం అర్థమవుతోంది. అయితే మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉండే అవకాశం ఉంది. సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ప్రతీ సీటు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు కీలకంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో అధికారం ఎవరిదో ఆ జిల్లా తేల్చబోతుంది. అక్కడ ఎక్కువ సీట్లు గెలిచిన పార్టీనే అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే...

### ఖమ్మంలో మారుతున్న లెక్కలు


ఖమ్మం తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీకి గుమ్మం కాబోతుందా అంటే అవుననే అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. తెలంగాణ రాజకీయం ఒక ఎత్తు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం మరో ఎత్తు అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన ఖమ్మం జిల్లా రాజకీయాలు విభిన్నంగా ఉన్నాయి. 2014, 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ హవా కొనసాగినా, ఈ జిల్లాలో మాత్రం పట్టు చిక్కలేదు. పది అసెంబ్లీ స్థానాలకు 2014 లో కొత్తగూడెంలో జలగం వెంకట్రావు ఒక్కరే గులాబీ పార్టీ నుంచి గెలిచారు. తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో తుమ్మల గెలవటంతోపార్టీ ఎమ్మెల్యేల సంఖ్య రెండుకు పెరిగింది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారు. అయినా 2018 ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ ఒక్క సీటుకే పరిమితం అయింది. ఆ తర్వాత కూడా మరోసారి టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు.

### ధీమాగా కాంగ్రెస్

6లో ▶

## గుడ్ న్యూస్ చెప్పిన మోదీ

- పేదలకు ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణీ
- కరోనా లాక్‌డౌన్ సమయంలో ప్రారంభమైన స్కీమ్
- 80 కోట్ల మందికి లబ్ది



దుర్గ్ (ప్రశ్న న్యూస్) పేదలకు ఉచిత రేషన్ పంపిణీ పథకంపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఈ పథకాన్ని మరో ఐదేళ్ల వరకూ కొనసాగించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం (పీఎంజీకేఏవై) మరో ఐదేళ్లు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వచ్చే డిసెంబరుతో ఈ పథకం గడువు ముగియనున్న విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పథకం పొడిగింపుపై ప్రధాని ప్రకటించారు. దీని వల్ల 80 కోట్ల మంది ప్రజలకు లబ్ది చేకూరనుంది. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలో పీఎంజీకేఏవై పథకాన్ని 2020 మార్చిలో కేంద్రం ప్రారంభించింది. ఈ పథకం కింద పేదలకు ఐదు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. కరోనా లాక్‌డౌన్ తర్వాత పేదలను ఆదుకోవడం

6లో ▶

## సెంటిమెంట్
# తప్పని కేసీఆర్

- కోనాయిపల్లి వెంకటేశుని దర్శించిన సీఎం కేసీఆర్
- నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు
- అక్కడే నామినేషన్ పై సంతకాలు



సిద్ధిపేట (ప్రశ్న న్యూస్) సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర ఆలయాన్ని సీఎం కేసీఆర్ దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలతో ఆలయంలో ప్రత్యేక

6లో ▶

## ఏపీ ప్రభుత్వం
# కీలక నిర్ణయం

- 10 బదులు 7వ తరగతిగా విద్యార్హత తగ్గింపు
- రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఉత్తర్వులు
- స్థానికత గుర్తింపులో మార్పు - మరో రెండు జోన్లు ఏర్పాటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలోని విద్యార్థుల స్థానికత గుర్తింపుకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్హత స్థాయిని 10వ తరగతి నుంచి 7వ తరగతికి తగ్గిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎక్కడ ఎక్కువ తరగతులు చదివారన్నది ఆధారంగా చేసుకుని దీన్ని నిర్ధారిస్తున్నారు. దాని ప్రకారమే ఉద్యోగ నియామకాలు, ఉన్నత విద్యలో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడటం, ఉన్నత విద్య కోసం బయట ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లడం వల్ల

6లో ▶

## కేసీఆర్ మళ్లీ సీఎం
# కాకుంటే రాష్ట్రం అధోగతి

- సింహం సింగిల్ గానే వస్తుందన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ మళ్లీ సీఎం కాకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ జల విహార్ లో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'ఓ బక్క పలుచని కేసీఆర్ ను ఢీకొట్టేందుకు చాలా మంది ఒక్కటవుతున్నారు. కేసీఆర్ ను ఓడించడమే తన జీవిత లక్ష్యమని షర్మిల ప్రకటించారు. ఒకటి మాత్రం పక్కాగా చెప్తా. 2014లో ఎవరినీ నమ్ముకోలేదు. ప్రజలనే నమ్ముకున్నాం. 2018లోనూ ప్రజలనే నమ్ముకున్నాం. 2023లోనూ ప్రజలనే నమ్ముకుంటాం. కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని నమ్ముతాం. మిమ్మల్ని నమ్ముతాం.' అని పేర్కొన్నారు.

### న్యాయవాదులపై ప్రశంసలు

న్యాయవాదులతో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మంత్రి కేటీఆర్

6లో ▶

## బీజేపీ-జనసేన
# పొత్తు ఖరారు



- బీజేపీ-జనసేన మధ్య కుదిరిన పొత్తు
- జనసేన పార్టీకి 11 సీట్లు కేటాయింపు
- గ్రేటర్‌తో పాటు ఖమ్మంలో ఎక్కువ సీట్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు మెజార్టీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఇక తెలంగాణలో బీజేపీ- జనసేన మధ్య పొత్తు ఎట్టకేలకు ఖరారైంది. పవన్ పార్టీకి 11 స్థానాలను కమలం పార్టీ కేటాయించింది. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఖమ్మం జిల్లాల్లో ఆ పార్టీకి ఎక్కువ సీట్లు కేటాయించారు. అనేక తర్జనభర్జనల మధ్య చివరకు బీజేపీ జనసేనకు కేటాయించే సీట్లను ప్రకటించింది. అయితే రెండు పార్టీల నుంచి పొత్తులు, సీట్లపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

### జనసేనకు కేటాయించిన సీట్లు

కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, నాంపల్లి, మల్కాజిగిరి, తాండూరు, కోదాడ, నాగర్ కర్నూల్, ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వరావుపేట.
ఇక బీజేపీ ఇప్పటికే మూడు విడదల్లో 88 మంది అభ్యర్థులను ప్రకటించింది. తొలి విడతలో 52, మలి విడతలో ఒక్కరికి, మూడో లిస్టులో 35 మందికి స్థానం కల్పించారు. ఈసారి ముగ్గురు ఎంపీలు బండి

6లో ▶

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న
# మద్దతు

- బీఆర్ఎస్‌లో ఆందోళన


- కాంగ్రెస్ ఊపుతో కేసీఆర్ గుండెలో గుబులు
- కాంగ్రెస్ ను ఒంటరి చేసే వ్యూహంలో కేసీఆర్ లెక్క తప్పాడా
- కోడండ రాం,శర్మిల కాంగ్రెస్ కు బేషరతుగా మద్దతివ్వడంలో గులాభిపార్టీలో ఆందోళన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రం ఆవిర్భవం నుండి ఉద్యమ పార్టీగా ప్రజల్లోకి వెళ్లిన అప్పటి టీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి రాగా ముచ్చటగా మూడోసారి అధికారం కోసం బలంగా ప్రయత్నాలు చేస్తున్నది. రెండు సార్లు అధికారంలో కొనసాగడంతో మూడో సారి పోటీలో ప్రభుత్వ వ్యతిరేకత ఎదురవడం సహజమే. ఈ వ్యతిరేకతను ఎదుర్కోవడానికి గులాబీ బాస్ గత కొన్ని రోజుల నుండి తన వ్యూహన్ని ఒక పద్ధతిగా అమలు చేసినట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా గుర్తింపు తెచ్చుకోలేని కాంగ్రెస్ విఫలమై రెండుసార్లు అధికారానికి దూరమైంది. ఇక మూడో ప్రయత్నంలో నైనా అధికారాన్ని

6లో ▶

## లిక్కర్ స్కాంలో
# కవిత నెంబరూ వస్తుంది

- హైదరాబాద్‌లో అనురాగ్ ఠాకూర్ హెచ్చరిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తప్పు చేసిన ఎవరూ తప్పించుకోలేరని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. హైదరాబాద్ లో ఎన్నకిల ప్రచారం కోసం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కామ్ ప్రతి ఒక్కరి నంబర్ వస్తుందని కవితను ఉద్దేశించి అన్నారు. లిక్కర్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియానే విడిచిపెట్టలేదని గుర్తు చేశారు. కవితను ఎలా విడిచిపెడతామంటూ

6లో ▶

## గేరు మార్చనున్న
# బండి సంజయ్

- రాష్ట్రవ్యాప్తంగా బండి సంజయ్ సుడిగాలి పర్యటనలు
- ఈనెల 6న నామినేషన్ వేయనున్న బండి సంజయ్
- 8 నుంచి సుడిగాలి పర్యటనలు ప్రారంభం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి జోరందుకుంది. అన్ని పార్టీలు ఇప్పటికే ప్రచారంతో దూసుకుపోతున్నాయి. అయితే బీజేపీ మాత్రం ఇంకా అంతగా ఊపందుకోనట్టే కనిపిస్తోంది. అయితే బీజేపీ ఇప్పటికే మూడు అభ్యర్థుల జాబితాల్లో 88 మంది అభ్యర్థులను ప్రకటించగా వాళ్లంతా ఇప్పుడిప్పుడు

6లో ▶

## సీఎం అసమర్థ పాలనలో
# గాలిలో దీపంలా ప్రజారోగ్యం

- సిగ్గుతో తల దించుకోవాలన్న లోకేశ్



అమరావతి (ప్రశ్న న్యూస్) సీఎం జగన్ అసమర్థ పాలనలో ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల పాలన ప్రజలకు శాపంలా మారిందని ధ్వజమెత్తారు. తాజాగా, నాగార్జున సాగర్ సమీపంలోని విజయపురి సౌత్ కమ్యూనిటీ ఆస్పత్రి ప్రాంగణంలో చెట్ల కింద రోగుల దుస్థితిపై ఆయన స్పందించారు. ఇలాంటి పరిస్థితి జగన్ చేతగాని పాలనకు అద్దం పడుతోందన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజన తండాల ప్రజలకు ఏకైక దిక్కుగా ఉన్న ఈ ధర్మాస్పత్రిలో మూడేళ్లుగా చెట్ల కిందే వైద్య సేవలు అందిస్తున్నారంటే సీఎం సిగ్గుతో తలదించుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వైద్య మంత్రి సొంత జిల్లాలోనే

6లో ▶

## నామినేషన్ దాఖలు చేసిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**ప్రజలకు అభివాదం చేస్తూ ఎలాంటి ఆర్భాటం లేకుండా నామినేషన్ కు బయలుదేరిన శ్రీధర్ బాబు**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అంతకు ముందు మంథని మండలంలోని కన్నాల గ్రామం లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అలాగే మంథని పట్టణములోని శ్రీ మహాలక్ష్మి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీధర్ బాబు సాదా సీదాగా ఎలాంటి ఆర్భాటం లేకుండా వెళ్లి మంథని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. గతంలో నాలుగు పర్యాయాలు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ గా మంత్రిగా మంచేశారు. శ్రీధర్ బాబు ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్నారు.

## గిరిజనుల పట్ల ప్రభుత్వ వైఖరిని సీఎం కెసిఆర్ స్పష్టం చేయాలి




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) గిరిజనుల పట్ల సీఎం కెసిఆర్ అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్టీ సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆదివాసీ హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఎల్హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొమరం బుచ్చయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరును, అధికార బిఆర్ఎస్ పార్టీ విధానాన్ని తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఎల్హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతు గిరిజన బందు హామీ ప్రకటన చేసినప్పటి నుండి సీఎం కెసిఆర్ ఉన్న గిరిజన ప్రజలకు ఎంతమందికి లబ్ది చేకూర్చారో తెలియజేయాలన్నారు. రాష్ట్రంలోని నిరుపేద గిరిజనులకు ఎన్ని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేశారో బహిర్గతం చేయాలని, ఎస్సి/ ఎస్టీ లలో ఎంత మందికి 3 ఎకరాల భూమి అందించారో చెప్పాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఏ ఏ ప్రాంతాలలో ఖర్చు చేశారు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు 100% రిజర్వేషన్ అమలు కోసం ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా తీర్మానాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో ఎందుకు జరుగలేదు తెలియపరచాలని, భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ కు మీ ప్రభుత్వ హయాంలో రక్షణ ఏది దానికి జవాబు చెప్పాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ఏజెన్సీ ప్రాంతాలలో పెస చట్టాన్ని ఎన్ని గ్రామాల్లో అమలుపరిచారో తెలియపరచాలని, ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ తో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేశారో తెలియపరచాలని, ఏజెన్సీ ప్రాంతంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందా తెలపాలని కొత్తగూడెం బహిరంగ సభలో వీటికి సీఎం కేసీఆర్ సమాధానం చెప్పకపోతే గిరిజనులంతా ఏకమై బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్హెచ్.పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రు నాయక్, ఉమ్మడి ఇంచార్జ్ మోహన్ నాయక్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, యువజన నాయకులు హథీరాం, వైరా నాయకులు నాగేష్ పాల్గొన్నారు.

## చేపల వేటకు చెరువులోకి వెళ్లిన వ్యక్తి మృతి



మంథని( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్పూర్,నెల్లిపల్లి గ్రామానికి చెందిన జెట్టి కనకయ్య (48) గ్రామ సమీపంలోని కుమ్మరికుంట చెరువులో శుక్రవారం సాయంత్రం సుమారు 4 నుండి 5 గంటల ప్రాంతంలో చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతు అయ్యాడు. అతనికి భార్య, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు, సర్పంచ్ మరియు ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే గొల్లంతైన వ్యక్తి మృతి చెందినట్లు శుక్రవారం రాత్రి గుర్తించారు. శవాన్ని చెరువులో నుండి బయటకు తీశారు. శనివారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గాజులపల్లి లో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన రొడ్డ ఆదర్శ్ (21) గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆదర్శ్ శుక్రవారం రాత్రి ఇంటిలో నుండి బయటకు వెళ్లాడన్నారు. తెల్లవారుజామున చెట్టు కు ఉరి వేసుకున్నట్లు తెలిసిందన్నారు. తమ కొడుకు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదని.. తమ కుమారుడు మృతి పై అనుమానాలు ఉన్నాయన్నారు.

## 15 వార్డు అభివృద్ధిపై కరపత్రం విడుదల

జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ 15 వ వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ఆధ్వర్యంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , బి అర్ ఎస్ ప్రభుత్వం 15వ వార్డు అభివృద్ధి కోసం గత నాలుగేళ్లలో మంజూరు చేసిన నిధులు,చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల మీద కరపత్రాన్ని రూపొందించారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యలయం లో కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ వెంట వార్డు నాయకులు కండెల గంగాధర్, ఏనుగుల రాజు, ఏనుగుల నరేష్, పులి మహేష్ తదితరులు ఉన్నారు.



## వలస నాయకులతో అసలు కాంగ్రెస్ లీడర్లు విలవిల..!!

**- ముందునుండి వున్న కాంగ్రెస్ నాయకుల పరిస్థితి ఏంటి.?**

**- అభ్యర్థుల ప్రకటన తర్వాత తాడో పేడో తేల్చుకుంటాం.?**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలని భావిస్తోంది. అందుకు అంది వచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగపరుచుకుంటూ అడుగులు ముందుకు వేస్తోంది. పార్టీ కోసం ఇంత కాలం శ్రమించిన నేతలను కాదని. పారాచూట్ నేతలువ స్తుండడంతో టికెట్లు ఎవరికి రానున్నాయి.? అనే ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. వలస వచ్చినవారికే టికెట్లు దక్కితే. ముందు నుండి ఉన్న కాంగ్రెస్ నేతల పరిస్థితి ఏంటి.? ప్రజలు కోరుకున్నట్లుగానే తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా చేసిన తర్వాత కూడా పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ తాజా పరిస్థితులను చక్కగా వినియోగించుకుంటుంది. అందుకు తగ్గట్టుగానే గెలవగలిగే అభ్యర్థులకు మాత్రమే టికెట్లు ఇవ్వాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే రాజకీయ, ఆర్థిక నేపథ్యం ఉన్న బడా నేతల వేటలో పడింది కాంగ్రెస్ పార్టీ. తన సర్వే టీమ్‌లతో 119 నియోజకవర్గాలలోని పేరున్న, బలమైన నేపథ్యం ఉన్న, గెలవగలిగే కెపాసిటీ ఉన్న నేతలను గుర్తించింది. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇన్నాళ్లు అనేక ఇబ్బందులకు, ఒడిదొడుకులకు ఎదురొడ్డి నిలబడి పార్టీ కోసం కష్టపడ్డ నేతలను పక్కన పెట్టేస్తున్నారన్న వాదన కూడా సీనియర్ నాయకుల్లో లేకపోలేదు. పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుండి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, కార్యకర్తలను కాపాడుకోవడం కోసం వివిధ రూపాలలో ఇన్నాళ్లు కష్టపడ్డామని ఆ నేతలు వాపోతున్నారు. పారాచూట్ నేతల కోసం బలి చేస్తున్నారని కొందరు నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీని నిలబెట్టుకోవడం కోసం ఎవరితో అయితే ఇబ్బందులు పడ్డారో అదే నేతలు వచ్చి పార్టీలో చేరి టికెట్లను తన్నుకు పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు. ఇప్పటిదాకా తమకి అండగా ఉన్న నేతలకి టికెట్ రాకపోతే రాష్ట్ర నాయకత్వం వద్ద తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమవుతున్నారని మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది..

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి గెలుపు బీఆర్ఎస్ ఓటమి

**- బిజెపి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు**

**- సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి**



తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ లో నియోజకవర్గ ప్రజలు బిజేపి కి బ్రహ్మరథం పడుతున్నారని సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను అవలంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను డిపాజిట్ దక్కకుండా ఓడించాలని అయన విజ్ఞప్తి చేశారు. బిజెపి అధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్లోని మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం మహిళా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగాపాణి ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేకల సారంగ పాణి మాట్లాడుతూ.. మహిళ సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గాన్ని భ్రష్టు పట్టించిన పద్మారావు గౌడ్ ను ప్రజలు ఓడిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లో ఏమేరకు అభివృద్ది చేయని పద్మారావు గౌడ్ కు ఓటు అడిగే హక్కు లేదని పేర్కొన్నారు. ఏ డివిజన్ కు వెళ్ళినా ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో పార్లమెటు ఇంఛార్జి రాజశేఖర్ రెడ్డి, మహంకాళి జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి అనిత, అధికార ప్రతినిధి శారద మల్లేష్, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, మహిళ మార్చ్ మహంకాళి జిల్లా కార్యదర్శి అనూష, మహిళ మో ర్చ కారువర్గ సభ్యురాలు నగమల్లేశ్వరి, మహిళా మోర్చ అధ్యక్షురాలు సత్యవతి, భానుమతి, జాయింట్ కన్వీనర్ సరోజ,శోభా మహిళ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కళావతి అధ్యక్షతన జరిగింది. మేకల కీర్తి, దుర్గా, లావణ్య, మేకల సుజాత, కనకట్లా హరి, సుక్క గణేష్ ముదిరాజ్, పోచయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడంలో పద్మారావు గౌడ్ పూర్తిగా విఫలం

**ఆదం సంతోష్ కుమార్**



తార్నాక (ప్రశ్న న్యూస్) నియోజకవర్గ బిడ్డగా నన్ను ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాను అని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం లాలాపేటలో లోని పలు ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇసుకబావి నుంచి ప్రారంభమైన ప్రచారం ఇందిరానగర్ సత్య నగర్ సిరిపూర్ కాలనీ చంద్రబాబు నగర్ లక్ష్మీ నగర్ లాలాపేట ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే తీరు వల్లే నియోజకవర్గంలో సమస్యలు పేరుకుపోయాయని ఆరోపించారు. తార్నాక డివిజన్ సాయి నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. స్థానికుడిగా నియోజకవర్గం ప్రజల స్థితిగతులు తెలిసిన వ్యక్తినైనా నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి తిరుతానని హామీ ఇచ్చారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు ఆయనకు ఎదురొచ్చి మద్దతు పలికారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. సంతోష్ కుమార్ ను గెలిపించి తీరుతామమంటున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాద్ గౌడ్, రాం లాల్, శ్రీను, కిషోర్, అనిల్ కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఎన్సిడిసి ధర్పల్లి వారు దుబ్బాకలో వరి కొనుగోలు కేంద్రం సీఈవో సుజాత, అధ్యక్షుడు జిర్రా మైపాల్ యాదవ్ చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు తమ వడ్లని తాలు, తప్ప, మట్టి లేకుండా శుభ్రపరచుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే మద్దతు ధర కచ్చితంగా లభిస్తుంది. ఇది రైతులందరి సంస్థ ఏ ఒక్కరికి చెందింది కాదు.దుబ్బాకలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం ప్రారంభించారు ఇది ఏ ఒక్కరిది కాదు మన అందరిదీ,ఏ సమస్య వచ్చినా, లాభం వచ్చిన ఇందులో ఉన్న రైతులందరికీ చెందుతుంది కాబట్టి రైతు రాజ్యం స్థాపించే దిశలో నడుస్తుంది కాబట్టి మోసం దగా ఉండదు. రైతులు మా కొనుగోలు కేంద్రానికి వచ్చి వరి అమ్మటానికి సీరియల్ నంబర్స్ రాయించాలి అలా ఎక్కడా మిస్టేక్ కాకుండా మంచి నిర్ణయంతో మంచి పట్టుదలతో అన్ని కొనుగోలు కేంద్రాల కంటే లాభం ఎక్కువ వచ్చే కొనుగోలు కేంద్రం లాగా మంచి ప్రశాంతంగా మీరు వడ్లని అమ్ముకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ, ఎన్ సి డి సి నేషనల్ సంస్థ ధర్పల్లి చైర్మన్ జిర్ర మైపాల్ యాదవ్, కోశాధికారి నల్ల పెంటయ్య, సీఈవో సుజాత, డైరెక్టర్ మిట్టపల్లి వెంకటేశ్వర్, దుబ్బాక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామ అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ సర్పంచ్ రాంరెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ రాంరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తానని మీడియా సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి రాంపూర్ గ్రామానికి బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఎలాంటి అభివృద్ధి జరగలేదని గ్రామ ప్రజలు సర్పంచ్ని ప్రశ్నించగా రాంపూర్ గ్రామం అభివృద్ధిలో వెనుకబడింది వాస్తవమేనని ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే మరింత రాంపూర్ గ్రామం వెనుక పడుతుందని రాంపూర్ గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందువలన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతానని మీడియా సమావేశంలో తెలిపారు .

## కుటుంబ పాలన అంతమొందిద్దాం బిజెపి కి పట్టం కడుదాం

**పటాన్ చెరు బిజెపి**

**ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్**

**పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం**



పఠాన్ చెరు( ప్రశ్న న్యూస్) కుటుంబ పాలన అంతమొందించి బిజెపి కి పట్టం కట్టాలని మాజీ శాసనసభ్యులు పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ కోరారు. జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం, మంగంపేట్, జంగంపేట్, ఉట్ల, దాదిగూడెం, శివానగర్, రాళ్లకత్వ, సొలక్ పల్లి, ఇమామ్ నగర్, అండూర్, జిన్నారం గ్రామాల్లో శనివారం పటాన్ చెరు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ బిజెపి కి ఓటు వేసి గెలిపించాలని విస్తృతా ప్రచరని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్




బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. నిరుపేద ప్రజల నుండి భూములను లాకొని లక్షల కోట్లల్లో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ అసపర్ధ పాలనకు చరమ గీతం పలుకుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి కి ఓట్లు వేసి గెలిపిస్తే సంక్షేమ పాలనను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కొల్చారం మండల పలు గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం..

## పలు గ్రామాల నుండి రాజిరెడ్డికి అపూర్వ స్పందన..!

## నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి





మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం పరిధిలోని పలు గ్రామాలలో రాంపూర్, కిష్టాపూర్, వసురంతాండ, పోతిరెడ్డిపల్లి, జలాల్పూర్, అంసాన్పల్లి, కొంగోడు గ్రామాలలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి పలు గ్రామాలలో మహిళలు మంగళ హారతి పట్టి పూలమాలతో బ్యాండు చప్పుడితో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరు అని బిఆర్ఎస్ పార్టీ అంటేనే కుటుంబ పాలన ఆ కుటుంబ పాలనను తరిమి కొట్టడానికి మీకు ఇదో చక్కటి ఆయుధం ఆ ఆయుధమే మీ ఓటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన 10 సంవత్సరాలు గడుస్తున్న గాని అభివృద్ధి మాత్రం శూన్యం ఇంటికొక ఉద్యోగం, యువకులకు నిరుద్యోగ భృతి, రుణమాఫీ, అని మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత ఈ బీఆర్ఎస్ దే కానీ తెలంగాణ ప్రజలు నీ మాయ మాటలను చూసి ఇప్పుడు నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరు అని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తెలిపారు తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని రాబోయే రాజ్యం ఇందిరామ రాజ్యం వస్తుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి తెలిపారు పలు గ్రామాలలో పర్యటిస్తుంటే గ్రామ ప్రజల నుండి చక్కటి స్పందన లభిస్తుంది ప్రజల నుండి వచ్చే స్పందనను చూసి అధికార పార్టీ నాయకులకు ఇటు బిజెపి నాయకులకు ఏమి చేయలేదు తెల్వక కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తే తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధిలో ముందు ఉంటుందని కావున ఇటు రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు తదుపరి వసురం తండా గ్రామ లంబాడి మహిళలతో డాన్స్ చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్సాహపరిచారు . ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ , టి పి సి సి మైనారిటీ సెల్ కార్యదర్శి హకీమ్ , శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ , కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ముత్యం గారి గోవర్ధన్ , పట్లూరి అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్ , మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసు రాజు , బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కం గారి రవీందర్ గౌడ్ , సంగయ్య పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్ , కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, ఎన్ ఎస్ యు ఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సమీర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు .

## జిల్లాలో రెండో రోజు 12 నామినేషన్లు దాఖలు

**: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్**



కీసర (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభ ఎన్నికల నామినేషన్లకు సంబంధించి రెండో రోజు శనివారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 నామినేషన్లు దాఖలయ్యాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ మేరకు నామినేషన్లకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 3, కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 5 నామినేషన్లు సంబంధిత ఆర్వోలు స్వీకరించారని పేర్కొన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శ్రీధర్రెడ్డి జిన్న, ప్రవీణ్ కుమార్ రెడ్డి గౌనిలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారన్నారు. అలాగే మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జాజుల భాస్కర్ శ్రమజీవి పార్టీ తరపున, చుండి శోభన్బాబు తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ తరపున, భారతీయ జనతా పార్టీ తరపున వి. ప్రసన్న నాయుడు నామినేషన్ దాఖలు చేశారన్నారు.కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చంద్రశేఖర్ చలిక స్వతంత్ర అభ్యర్థిగా, మామిళ్ళ ఆనంద్ ఇండియా ప్రజాబంధు పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రేవు చిన్న ధనరాజ్, స్వతంత్ర అభ్యర్థిగా ఎం.మల్లేశం, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ తరపున కర్రి వెంకోజీ రావు, స్వతంత్ర అభ్యర్థిగా మంజుల ఉప్పల, స్వతంత్ర అభ్యర్థినిగా అలమూరి తిమ్మయ్యచారి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున తమ నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. రెండో రోజు నామినేషన్ల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఒక్క నామినేషన్ కూడా రాలేదని పేర్కొన్నారు. ఈ మేరకు రెండో రోజు సైతం నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

# బోయిన్ పల్లి ఆర్యవైశ్యుల మద్దతు ఎంకేఆర్ కే

**- కుల సంఘాలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భేటీ**

**- యూనానాన్మాస్గా మాధవరం కృష్ణారావు వైపే బోయిన్పల్లి ఆర్యవైశ్యులు**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం బోయిన్పల్లి డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నివాసంలో ఆర్యవైశ్యులు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిఆరెఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు.సిఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు మరవరని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పేర్కొన్నారు.దేశంలోఏ పార్టీ కుల సంఘాలను ఆదరించిన పాపాన పోలేదని,భారసా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తూ, వారి కులవృత్తులకు పనిముట్లు, గొర్రెలు, చేపలు, కుల సామాజిక భవనాల కోసం స్థలాలు, నిర్మాణాలు చేపట్టిన ఘనత కేవలం సిఎం కేసిఆర్ కే దక్కిందన్నారు. అలాగే మాధవరం కృష్ణారావు ప్రతి పక్షాల పై దుమ్మెత్తారు.ఓటు హక్కు లేని వారు నియోజకవర్గంలో పోటీ చేయడం దురదుష్టకరం అని ఏద్దేవా చేశారు. స్థానిక బోయినపల్లి డివిజన్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు టిఆర్ఎస్ పార్టీకి జై కొట్టి ముందుకు రావడం శుభ పరిణామం అని కొనియాడారు. మరో వైపు సంఘ సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా నిలిచారు.రాబోయే ఎన్నికల్లో తమ ఓటు టిఆర్ఎస్ కే అంటూ తీర్మానం చేశారు. డివిజన్ లో ఆర్యవైశ్యలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు వారి సేవలను కొనియాడారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. ప్రత్యేకంగా బోయిన్పల్లి ఆర్యవైశ్య సంఘ సభ్యులుగా 800 కుటుంబాలు ఉండగా ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు చొప్పున రెండు వేల నాలుగు వందల మంది ఓటర్లు ప్రభావం చూపుతారని వివరించారు.ఆర్యవైశ్యులుప్రేమాభిమానాలు చాటుతూ ఎంతోమందికి అండగా నిలిచారనిఅభినందించారు.పేదలు, వెనుకబడి కుటుంబాలకు చెందిన వారిలో సుమారు ఐదు మందికి పెళ్లిళ్లు చేసి తమ దాతృత్వాన్ని చాటారని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యుల్లో 30% మంది కోటీశ్వరులు కాగా 70 శాతం మంది మధ్యతరగతి, పేదలు మధ్యతరగతి వారు ఉన్నారని వివరించారు.వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీయిచ్చారు. ఆర్యవైశ్య భావనాలు, సముదయాల నిర్మాణం కోసం ముందుంటా అని స్పష్టం చేశారు.టిఆర్ఎస్ హ్యాట్రిక్తో పాటు భారీ మెజారిటీలో ఆర్యవైశ్యుల భాగస్వామ్యం ఉంటుందని బోయిన్పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కైలాస్ రామచంద్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో ముద్దం నరసింహ యాదవ్, బిఆరెఎస్ సినియర్ ఉద్యమకారులు ప్రభు గుప్తా, ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి అధ్యక్షులు కైలాష్ రామచంద్రం, సెక్రెటరీ యేలకంటి మురళీకృష్ణ, నిజాంపురం రాము, ట్రెజరర్ పురం దుర్వాసులు, కోర్ కమిటీ సభ్యులు గూటూరి వెంకట్ రమణ ,ఉప్పల అశోక్, కొత్త శివకుమార్ ,కందూరి నాగిశెట్టి, పూర్ణచందర్ గుప్తా, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్లో కాంగ్రెస్ పార్టీకి

## పెరుగుతున్న ప్రజల ఆదరణ



కాప్రా (ప్రశ్న న్యూస్)ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రచారానికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ,నాగార్జున నగర్,సోనియా గాంధీ నగర్,చక్రిపురం కాలనీల్లో చర్లపల్లి డివిజన్ నాయకులతో కలసి పరమేశ్వర్ రెడ్డి సతీమణి రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ సొమ్మును దొచుకొని తింటున్నారని,రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకే అందుతున్నాయని ఆరోపించారు.ఉప్పల్ నియోజక వర్గంలో కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసినట్లు డబ్బా కొట్టుకుంటున్నారని,ఎక్కడి అభివృద్ధి జరిగిందో చూపించాలని అన్నారు. ఉప్పల్ నియోజక వర్గం అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, ఒక్క అవకాశం కల్పించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు .పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తారని, అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు సీతారాం రెడ్డి,రాఘవ రెడ్డి,అంజీ రెడ్డి, గోపాల్ యాదవ్,గడ్డం యాదగిరి,నగేష్,ప్రశాంత్, సుమన్, రాజు, జీవన్,కమలాకర్, రమాకాంత్ రెడ్డి, పూర్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలి

## ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాం

**6 గ్యారంటీ కార్డు పథకాల వల్ల అందరికీ లబ్ధి చేకూరుతుంది**




మంథని( ప్రశ్న న్యూస్ ) ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించాలని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరారు. గురువారం మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం వల్ల జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన తెలిపారు ముఖ్యంగా నిధులు నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అందుకు అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. ముఖ్యంగా మంథని ప్రాంతానికి ఎలాంటి నిధులు ఇవ్వకుండా అభివృద్ధి కి ఆటంకంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గజ్వేల్ సిద్దిపేట్ సిరిసిల్ల ప్రాంతాలకు మాత్రమే అధిక నిధులు ఇచ్చి అన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ కార్డు పథకాలను తూచా తప్పకుండా అమలుపరిచి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## వేద విద్యార్థులచే మంథనిలో వైభవంగా శోభయాత్ర

**భగవాన్ నామస్మరణతో తన్మయం చెందిన ప్రజలు**



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలో శనివారం శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో ఇరు రాష్ట్రాల్లోని వేద పాఠశాలలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు మొదటిసారిగా మంథని పట్టణంలో 2002 సంవత్సరంలో ఇలాంటి శోభాయాత్ర జరిగింది. తిరిగి 21 సంవత్సరాల తర్వాత జరిగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను భక్తి భావం పట్ల తన్మయుల్ని చేసింది జైశ్రీరామ్ హర హర మహాదేవ అని నినాదాలు చేస్తూ భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు. గత మూడు రోజులుగా మంథనిలో నిర్వహిస్తున్న వేద సభ ఈరోజు మూడో రోజుకు చేరింది. వేద సభలో ఉభయ రాష్ట్రాల వేద పాఠశాలలకు చెందిన విద్యార్థులు వేద విద్యపై నిర్వహించిన పరీక్షల్లో పాల్గొన్నారు వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో నిరంతరం ఏదో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం జరుగుతుండడం విశేషం. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలలో బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు సాయినాథ శర్మ, కార్యదర్శి బ్రహ్మానంద శర్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గట్టు నారాయణ గురూజీ, శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు కర్నె హరిబాబు, దుద్దిల్ల మారుతి తో పాటు పట్టణ ప్రముఖులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

## క్షయ లక్షణాలు ఉంటే వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయించుకోండి: డాక్టర్. అరుణకుమారి



నాగోల్ (ప్రశ్నాన్యూస్) క్షయ వ్యాధి నుండి స్వస్థత పొందేందుకు రోగులు మందులతో పాటు బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా క్షయ విభాగం అధికారి డాక్టర్.అరుణ కుమారు తెలిపారు. జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ టీబీ అసోసియేషన్ ఆద్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం సరకుల పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతు క్షయవ్యాధి భారీన పడిన పేద రోగులకు చేయుతనందించాలని, అలాగే పౌష్టికాహారం సరకులను అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే వ్యాధి లక్షణాలతో భాధపడేవారు అలస్యం చేయక వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్, రహీం, టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ నరేష్ కుమార్, టీబీ ఎచ్.వి.మధుబాబు, ల్యాబ్ టెక్నిషియన్ సమీ తదితరులు పాల్గోన్నారు.

## ఓటు హక్కు సౌలభ్యాలను సద్వినియోగం చేసుకోవాలి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ పలు రకాల సౌలభ్యాలు కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డిప్యూటీ ఎన్నికల అధికారిని బిఎస్ లతా అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారిని మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నదని 12 శాఖలలోని ఉద్యోగులు ప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత్ ఎన్నికల కమిషన్ అనుమాతించడం జరిగిందని తెలిపారు. పోస్టర్ బ్యాడ్ ద్వారా ఓటు హక్కు కల్పించేందుకు 12-డి ఫారం లో పూర్తి వివరాలతో ఆయా శాఖల నోడల్ అధికారులకు ఈనెల 6లోగా సమర్పించాలని సూచించారు సంబంధిత శాఖల నోడల్ అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులు ప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రోత్సహించాలని సూచించారు.

## ఇండిపెండెంట్ గా మేయర్. పారిజాత నర్సింహరెడ్డి నామినేషన్



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగ పడిన భడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ మేయర్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహరెడ్డి మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా శనివారం నాడు నామినేషన్ వేసారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ జండాలు, కండువాలు,కార్యకర్తలను పక్కకు పెట్టి కేవలం తన కుటుంబ సభ్యులతో వెళ్లీ నామినేషన్ వేసారు.నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్యాన్ని ప్రజల్లో చోచ్చుకు పోయే విధంగా ఎంతో కృషి చేసామని అయినను తనకు టికెట్ ఇవ్వకుండా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించడం దారుణమని, చివరకు ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి ప్రయత్నించినను ఫలితం లేదని నిరాశను వ్యక్తం చేసారు. ఇక కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన పారిజాత నర్సింహరెడ్డిని నామినేషన్ ఉపసంహరించుకొని లక్ష్మారెడ్డికి మద్దతివాలని కొరతారా లేక తిరుగుబాటు ముద్రవేసి పార్టీ నుండి బహిష్కరిస్తారో అనే విషయంలో టీపీసీసీ అధిష్టానం నిర్ణయం ఏ మేరకు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే

## ఈ నెల 10 నుంచి నిర్మల్ లో బేస్ బాల్ క్రీడలు

**: బాషబోయిన వాసు**



గోదావరిఖని ( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర స్థాయి బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల10,11, 12 న నిర్మల్ లో జరుగును.ఈ సందర్భంగా జిల్లా స్థాయి బేస్ బాల్ ఎంపిక పోటీలు తేదీ 05-11-2023 ఉదయం 10 గంటలకు గోదావరిఖని ప్రభుత్వం పీజీ కళాశాలలో నిర్వహించబడును ఆసక్తి గల క్రీడాకారులు జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి భాషబోయిన వాసు 8919885111 నందు సంప్రదించగలరు.

# సియస్టీ భీష్మున్ని ఆశీర్వాదం తీసుకున్న లాస్యనందిత

- కేజేఆర్తో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నంధిత భేటీ
- కుటుంబ సమేతంగా కలిసి ఆశీర్వాదం
- గెలుపు కోసం కృషి చేయాలనీ విజ్ఞప్తి

కంటోన్మెంట్(ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత స్థానిక నేతలతో సంప్రదింపులు చేపట్టి తన గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ ,ఇప్పటికే నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి చేసిన ఆమె మరో అడుగు ముందుకేసి స్థానిక బిఆర్ఎస్ నేతలు అందరిని కలుపుకొని పోయేందుకు కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే పలువురు నేతలతో సమావేశమై పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత కే.జనార్దన్ రెడ్డిని మర్యా పూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి ఎన్నికల కార్యాచరణ పైన చర్చించారు. ఈ సందర్భంగా లాస్య నందిత కంటోన్మెంట్ కే భీష్ముడు కనుకుల జనార్ధన్ రెడ్డి అంటూ పెద్దవారు వీ ఆశీర్వాదం తప్పనిసరి అన్నారు.కేజేఆర్ మీడియాతో మాట్లాతూ పలు అంశాలను లేవనెత్తారు. 1980 వరకు రాజకీయాలు ఒక లెక్క ఆ తర్వాత మరొక లెక్క అని చెప్పి ఆయన వివరించారు. నాడు సంస్కృతికి సాంప్రదాయాలకు మాటలకు ప్రాధాన్యతనిచ్చారని, తాజా రాజకీయాల్లో ఆ సంస్కృతి పూర్తిగా కనుమరుగైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆనాడు ఒకరిపై ఒకరికి ప్రేమానురాగాలు ఉంటే,నేడు విద్వేషాలు రెచ్చగొడుతూ అసభ్య పదజాలంతో (వల్గర్) మాట్లాడుతూ రాజకీయాలు పూర్తిగాచిన్నాభిన్నమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.పార్టీ నియమాలు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగుతుంటే... రాజకీయ నాయకులు మాత్రం నియమాలను నిబంధనలను తుంగలో తొక్కారని చిట్ చాట్ లో తెలిపారు. రాజకీయ నేతల తీరును సహించలేకనే ఆయన పార్టీ మారినట్లు పరోక్షంగా వివరించారు.ఏదేమైనా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత గెలుపు



ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీత, సినియర్ మహిళా నాయకురాలు నివేదిత, బిఆరెఎస్ సినియర్ నాయకులు కనుకుల తిరుపతి రెడ్డి, పద్మా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

## బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్




మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని నియోజకవర్గం ము త్తారం మండల తాపీ మేస్త్రీల సంఘం 100 మంది భీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గారి సమక్షంలో చేరడం జరిగింద కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని భీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హార్, కాటారం, మహదేవ పూర్, మహాముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మంథని పట్టణంలో రాజాగృహా లో ముత్తారం మండల తాపీ మేస్త్రిల సంఘం సుమారు వందమంది భీఆర్ఎస్ లో చేరారు. మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్బంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు. వారితోపాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ లో బండారి లక్ష్మారెడ్డికి పెరుగుతున్న ఓటు బలం

ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న భారీ చేరికలతో, ఓటు బలాన్ని భారీగా పెంచుకుంటూ, బండారి లక్ష్మారెడ్డి కారు హై స్పీడ్ లో దూసుకెళ్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, అలవికాని హామీలను, అసత్యపు ఆరోపణలను, ఫేక్ మాటలను నమ్మకుండా, కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉంటుందని బలంగా నమ్ముతూ, ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కార్యకర్తలు భారీగా చేరుతున్నారు.తాజాగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఉప్పల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీరామ కాలనీ నుండి 100 మంది, లక్ష్మీనారాయణ కాలనీ నుండి 100 మంది మరియు మాజీ కార్పొరేటర్ సుగుణ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యనగర్ కాలనీ నుండి 50 మంది మహిళలు, యువకులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ చేరికల కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ, మస్తాన్ ఫిరోజ్, జానీ



బాషా, మిరావలి, నరేష్, చిన్న, సాయిరాం, ప్రసాద్, సందీప్, ప్రదీప్, మనోహర్, కిషోర్, నరేందర్, ఏం.సాయికిరణ్, నవీన్, ప్రవీణ్, నగేష్, సంతోష్, మహేందర్, రాకేష్, వినయ్ ,శ్రీరామ కాలనీ నుండి బిఆర్ఎస్ ఫౌండర్ అనితారెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రశాంతి, వై.స్వప్న, ఎం.సుకన్య, ఎం.సుజాత, యం.జయ, జి.సరోజ, కే.లక్ష్మి, ఎం.లక్ష్మి, పి.సుగుబాయ్, ఎం.సంధ్య,



ఎం.స్వాతి,సత్య నగర్ కాలనీ నుండి ఏం.లింగం, వెంకటేష్, కృష్ణ మోహన్ నేత, సత్యనారాయణ నేత, యాదగిరి చారి, వెంకటేష్ చారి, ఏక స్వామి, సురేష్, ఎల్.శివ, దేవరాజు, కరుణాకర్ రాజు, నాగయ్య, అర్. వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరిపించాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మేడిగడ్డ బ్యారేజ్ లో పిల్లర్లు కుంగడం అన్నారం బ్యారేజ్ వద్ద బుంగలు ఏర్పడడంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. కాళేశ్వరం కట్టినప్పుడు అన్న తానేనని చెప్పుకున్న కేసీఆర్ ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను స్వయంగా తానే డిజైన్ చేసినట్టు కేసీఆర్ చెప్పారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమీటి రేవంత్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో పెద్ద పెద్ద ప్రసంగాలు కూడా చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ అన్నీ తానే అని సీఎం గొప్పలు చెప్పుకున్నారని ఇప్పుడు మాత్రం నోరు విప్పడం లేదన్నారు. కాళేశ్వరంలో ఇంత ఉపద్రవం జరిగినా కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. డిజైన్ల లోపాలు, నాసిరకం పనులు జరిగాయని ప్రభుత్వానికి తెలుసని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతి కేంద్రం ఎందుకు విచారించదన్నారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కేంద్ర ఎందుకు మౌనంగా ఉంటోందని బీజేపీ చెప్పాలన్నారు.పిల్లర్లు కుంగగానే బీఆర్ఎస్ ప్రభుత్వం టెక్నికల్ సమస్య అని తప్పించుకుంటోందన్నారు. కాళేశ్వరంలో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నిర్మాణాల్లో ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. బాధ్యతలపై తక్షణమే క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ డొల్లతనాన్ని కేంద్ర కమిటీ బయట పెట్టిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 6 నెలలో కాంట్రాక్ట్ సంస్థ వ్యారెంటీ పూర్తవుతుందని కేంద్ర కమిటీ అడిగిన అంశాల్లో తొమ్మిదింటికి వివరాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ పాపం పండే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కాంగ్రెస్ మొదలు పెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆయన ఆలోచనలు మారి ఆశలు పెరిగాయని రేవంత్ రెడ్డి చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజుల ప్లానింగ్ వేరు, నిర్మాణం వేరు కాబట్టే మునిగిపోతున్నాయని రేవంతే ఆరోపించారు. ఎల్ అండ్ టీ కంపెనీపై చర్యలు తీసుకోవడానికి కేసీఆర్ ఎందుకు వెనకాడుతున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# రాష్ట్రంలో కరువు సీఎంకు కనిపించలేదా?

- చంద్రబాబుపై అక్రమ కేసుల మీదే దృష్టి

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో తీవ్ర కరవు, దుర్భిక్షం తాండవిస్తున్నా, కేబినెట్ భేటీలో కనీసం చర్చ జరగలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబుపై కేసులు పెట్టేందుకే సమయాన్నంతా వెచ్చిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు మండలాల ప్రకటనలోనూ రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. లక్షలాది ఎకరాల్లో కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాష్ట్రంలో 70 శాతం మంది ఆధారపడిన వ్యవసాయం రంగంపై సీఎం, మంత్రుల ఉదాసీన వైఖరిని ఖండించారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ ప్రజలు వలస బాట పడుతున్నది సీఎం జగన్ కు కనిపించడం లేదా.? అంటూ ప్రశ్నించారు. వ్యవసాయ రంగంపై కనీసం సమీక్ష కూడా చేయకపోవడం ప్రజల దౌర్భాగ్యమని, రైతులు, రైతు కూలీల వలసలకు జగన్ రెడ్డి దోపిడీయే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- రైతుల బాధ కనిపించలేదా.?

సీఎం జగన్ కు రాష్ట్రంలో అన్నదాతల బాధ కనిపించడం లేదా.? రైతుల సమస్యలు, సాగునీరు అందక కర్షకులు పడుతున్న అవస్థలపై కేబినెట్ లో చర్చించే తీరిక కూడా లేదా? అంటూ అచ్చెన్నాయుడు నిలదీశారు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కరువు వల్ల రూ.30 వేల కోట్ల నష్టం జరిగిందని కేంద్రానికి నివేదించగా, ఇక్కడ వ్యవసాయం రంగంపై కనీసం సమీక్ష కూడా చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడంలో ఉన్న శ్రద్ధ, పంటలు కాపాడడంలోనూ, రైతులను ఆదుకోవడంలో లేదని ఎద్దేవా చేశారు.

- మొక్కుబడిగా ప్రకటించారు

రాష్ట్రంలో 400 మండలాలు కరువు ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా, సీఎం జగన్ మొక్కుబడిగా కేవలం 103 మండలాల్లోనే కరువు ఉన్నట్లు ప్రకటించారని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్డీఆర్ఎఫ్ కింద కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి జులైలో రూ.500 కోట్లు విడుదల చేస్తే, జగన్ రెడ్డి కనీసం పంటలు కాపాడటానికి, తాగునీటి వసతి కల్పనకు కూడా రూపాయి ఖర్చు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కరువుకు ప్రజలకు బలవ్వడానికి, రైతులు, రైతు కూలీల వలసలకు సీఎం దోపిడీ పాలనే కారణమని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు చేయగా, వైసీపీ హయాంలో రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుంటే పేదల వలసలు ఉండేవి కావని చెప్పారు.

- సీఎం క్షమాపణ చెప్పాలి

టీడీపీ హయాంలో నదుల అనుసంధానంతో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేస్తే, అప్పట్లో వైసీపీ నేతలు వట్టిసీమ అన్నారని, ఇప్పుడు



ఆ నీరే ఆధారమైందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. పట్టిసీమపై నిందలు వేసిన సీఎం జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంతటి కరువు తాండవిస్తున్నా, ప్రజలు అల్లాడుతున్నా కరువు సాయం ప్రకటించలేదని, కరెంట్ కోతలతో రైతులు అల్లాడుతున్నారని అన్నారు. సీఎం జగన్ ప్రజలు, రైతులను మోసం చేశారని, కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర దుర్భిక్షంపై చర్చించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బోధన్ లో ఇసుక మాఫియా జోరు

- ప్రతిరోజూ రాత్రిపూట రెచ్చిపోతున్న వైనం
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- అధికారుల కనుసైగల్లో ఇసుక తరలింపు
- నాయకులు సూత్రధారులు పాత్ర దారులుగా ఇసుక తరలింపు
- రాత్రిపూట పూట హున్స, మందర్నా, తగ్గేలి తో పాటు

పలు మంజీర సరిహద్దు గ్రామాల నుంచి అధిక లోడుతో జోరుగా తరుతున్న ఇసుక



**బోధన్( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూరు మండల సరిహద్దు ప్రాంతంలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. మంజీరా సరిహద్దు గ్రామాల నుంచి ప్రతి రోజు అధికలోడుతో ప్రత్యేక వాహనాల లో ఇసుక భారీగా తరలిస్తున్న సంబంధిత శాఖ అధికారులు వీటిపై దృష్టి పెట్టకుండా పోగా వారు ఇచ్చే మాముళ్ల మత్తులో మునుగుతున్నారని అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాలురా మండలం హుంసా మందర్నా తగ్గేలి తో పాటు పలు గ్రామాలనుంచి ప్రతిరోజు ప్రత్యేక వాహనాలు ఇసుక అధికలోడుతో భారీగా ఇసుక అవసరం ఉన్నవారికి ఇసుక మాఫియాదారులు తరలిస్తూ అధిక రేటు తో విక్రయాలు చేస్తూ ఇసుక మాఫిదారులు భారీగా సొమ్ము చేసుకుంటూ ఇసుక అవసరం ఉన్న వారి జేబులను కొల్లగొడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాలూర మండల రెవెన్యూ అధికారుల తో పాటు బోధన్ రెవిన్యూ అధికారులు వీటిపై దృష్టి పెట్టాల్సి ఉండగా వివిధ శాఖలు చెందిన అధికారులు వీటిపై దృష్టి పెట్టాల్సి ఉండగా అటువైపు కన్నెత్తి చూడకుండా ఇసుక మాఫియా దారులు ఇచ్చే మామూళ్ల మత్తులో మునుగుతూ వాళ్లా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

ఉదయం, సాయంత్రం వరకు అభివృద్ధి పనుల పేరుతో ఒకే వే బీల్లు పై అనేక వాహన ల ద్వారా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఈ ఇసుక మాఫియాలో బోధన్ తో పాటు చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న కొంతమంది లీడర్లు కొంతమంది విలేకరులు కొంతమంది బడా బాబులు లీనమై ఉన్నారని, వారు సంబంధిత శాఖ అధికారులకు గుప్పెట్లో పెట్టుకుని వారికి మామూళ్లు ఇస్తూ వినకపోతే మరోవైపు వారిపై ఒత్తిడి తెచ్చి మరి ఇసుక మాఫియా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతిరోజు రాత్రిపూట ఇసుక అక్రమంగా జోరుగా తరులుతున్న ఎందుకు అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైన రాత్రిపూట అక్రమంగా జోరుగా తరులుతున్న ఇసుక అక్రమ రవణపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంపి విజయసాయి బెయిల్ రద్దు చేయాలి

**- సీజేఐకి పురందేశ్వరి ఫిర్యాదు**

**విజయవాడ** ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై భారత ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసారు. ఇటీవల వైసీపీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నెలకొన్నది తెలిసిందే. .పదేళ్లుగా విజయసాయిరెడ్డి బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని.. జనాలను బెదిరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని పురందేశ్వరి లేఖలో పేర్కొన్నారు.విజయసాయి తన పదవులను అడ్డంపెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారని.. బెయిల్పై బయటకు వచ్చిన తరువాతలో ఏపీలో మద్యం, ఇసుక, భూముల, మైనింగ్లో అక్రమాలకు పాల్పడ్డారని అంటూ ఫిర్యాదు చేసారు. విజయసాయిపై నమోదైన కేసుల తాలూకా వివరాలతో పాటు ఇటీవల మద్యం, ఇసుక, మైనింగ్ వివరాలను జత చేస్తూ.. ఆయన బెయిల్ రద్దు చేయాలని లేఖలో పురందేశ్వరి కోరారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిఆర్ఎస్ కి ఓటు వేసినట్టే

**-సిద్దిపేట** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిఆర్ఎస్ కి ఓటు వేసినట్టేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా, కేసీఆర్ ను మస్తూ కొట్టి, మన రెండు పార్టీలు కలిసి బీజేపీ ని ఓడించుదామని ప్రతిక ముఖంగా చెప్పడం రాజకీయ నిస్సిగ్గుతనానికి పరాకాష్ట అన్నారు 2009 కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ పదవులు అనుభవించిన కేసీఆర్ కు, 2014 లో 7 గురు ఎమ్మెల్యేలను, 2018 లో 12 మంది ఎమ్మెల్యేలను అందించిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఇలా రాజకీయ నిస్సిగ్గు పనులకు పాల్పడి, బీజేపీను అధికారంలోకి రాకుండా తెరవెనుక ఒప్పందాలను కుదుర్చుకుని, తెలంగాణా రాష్ట్రాన్ని, తెలంగాణా ప్రజలను మరో అవినీతి అంధకారంలోకి నెట్టిందుకు ఈ పార్టీలు పూనుకున్నాయని విమర్శించారు. 2018 లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, ప్రస్తుత బిఆర్ఎస్ మేనిఫెస్టో ఒకటేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఈ రెండు పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు కూడా దాదాపు ఒకే విధంగా ఉన్నాయని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా, కేవలం పోటీలు పడి ఉచితాలను ప్రకటించి, ఓటర్లను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఎద్దేవా చేశారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఉచితాలు ఇంకా నెరవేర్చకపోగా, అధికారంలోకి వచ్చి 6 నెలలు తిరగకుండానే, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు 9 యేండ్ల దొర్గ్య కేసీఆర్ కుటుంబ పాలనలో, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలి, ఫాంహౌస్ కు పరిమితమైన కేసీఆర్, కేవలం ఎన్నికల కోసం బయటకు వచ్చి, కాంగ్రెస్ పార్టీతో కలిసి వింత నాటకాన్ని ఆడి, తెలంగాణా ప్రజానీకాన్ని మరలా మోసం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని అన్నారు. 30 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మంది దుర్మరణం పాలైనప్పుడు, వరదల్లో ఎంతో మంది మృత్యువాత పడ్డప్పుడు, వరదల్లో కడెం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినప్పుడు, టిఎస్పిఎస్సి పేపర్లు లీకు జరిగి, ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు ఫామ్ హౌస్ నుంచి బయటకు రాని కేసీఆర్, ఈరోజు ఎన్నికలు రాగానే బయటకు వచ్చి, కాంగ్రెస్ తో కుమ్మక్కు అయ్యి, ప్రజలను మరలా మోసం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారన్నారు. ప్రజలంత భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి, ఈ జిత్తులమారి నక్కలను గుర్తుంచుకుని, వీరిని తెలంగాణా పొలిమేరల అవతలకి తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ బలోపేతానికి అందరూ కృషి చెయాలి

**కాకినాడ** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని కేంద్ర మాజీమంత్రి,సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు డా.యమ్. యమ్. పళ్ళంరాజు పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటుహక్కు సద్వినియోగం చేసుకుని మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నుకున్న వ్యక్తి సిద్ధాంతపరంగా కట్టుబడి ఉన్నారా లేదా గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పరిపాలనా కాలంలో కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందన్నారు. తెలుగుదేశం, వైస్సార్ సీపీ పార్టీలు ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని పరిపాలన సాగించలేదు. ప్రజాస్వామ్యం మర్చిపోయే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయన్నారు.మల్లిఖార్జున ఖర్గే పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.తగినంత బలం లేకపోయినా బీజేపీ కుతంత్రాలతో రాష్ట్రాలలో అధికారం చేపడుతోందని అన్నారు. ప్రజల మనోభావాలకు బీజేపీ విలువ ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేసిందని అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డా.పాండురంగారావు, పీసీసీ సభ్యులు ఆకుల వెంకటరమణ, నగర అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు,మల్లిపూడి శ్రీరామమూర్తి,కోలా ప్రసాద్ వర్మ,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉర్దూ స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

**మదనపల్లె** సంక్షేమ పాలన కోసం మరొక సారి వైసిపిని గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మరొక్క సారి గెలిపించు కోవాలని ఎమ్మెల్యే నవాజ్ భాష విజ్ఞప్తి చేశారు. నేడు మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డుకు సంబంధించి ఇందిరానగర్ ఉర్దూ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీళ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, కౌన్సిలర్లు వసీం, చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఎస్వీ.రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జగనన్న సురక్ష పథకం కింద ప్రజలకు వివిధ రకాల మున్సిపల్, పంచాయతీ సేవలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద సర్వే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## టీడీపీ నేతలపై వేధింపులే వైకాపా లక్ష్యం

**పెద్దాపురం** రాష్ట్రంలో ఉన్న మద్యం, ఇసుక ఇతర పకృతి వనరులను సీఎం వైయస్ జగన్ యదేచ్ఛగా దోపిడీ చేస్తుండగా మాజీ సీఎం చంద్రబాబు మాత్రం తప్పుడు కేసులను ఎదురుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉందని మాజీ హోంమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు.

సీఎం జగన్ ప్రభుత్వం టీడీపీ నేతలను వేధింపులు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని వారిని పలు రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నట్లు రాజప్ప చెప్పారు. 2021వ సంవత్సరం అక్టోబర్ 6వ తేదీన కాకినాడ సీ పోర్టులోకి అక్రమంగా ప్రవేశించి అక్కడ జరుగుతున్న ఎగుమతి దిగుమతులకు ఆటంకం కల్పించారనే ఫిర్యాదుపై టీడీపీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నవీన్ కుమార్, వనమాడి వెంకటేశ్వరరావు, ఎస్వివిఎస్ఎన్ వర్మ, కొమ్మారెడ్డి పట్టాభిరాం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యనమల కృష్ణుడు, మోకా ఆనంద సాగర్, తుమ్మల రమేష్లపై పోర్ట్ పోలీసులు కేసులు నమోదు చేశారు.కాకినాడ పోర్టు పోలీస్ స్టేషన్లో పోలీసులతో 4ఎ నోటీసులు అందుకునే నిమిత్తం రాజప్పతో పాటు మాజీ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, జ్యోతుల నవీన్ కుమార్లతో పాటు టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 41ఎ నోటీసులు అందుకున్న అనంతరం పోర్టు పోలీస్ స్టేషన్ బయట విలేకరులతో నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు ప్రసంగించారు.ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ తాము టీడీపీ తరపున కాకినాడ సీ పోర్టులో మాదకద్రవ్యాలకు సంబంధించి సరఫరా జరుగుతోందని ఆ పోర్టులోకి తనిఖీల నిమిత్తం వెళ్లేందుకు అనుమతి తీసుకున్నామన్నారు. అప్పుడు పెట్టని కేసులు తర్వాత తమపై బలవంతంగా నమోదు చేసినట్లు చెప్పారు.

రెండేళ్ల పాటు కాలయాపన చేసి గత నెలలో నోటీసులు తీసుకోవాలంటూ పోలీసులు వేధింపులు గురి చేశారని రాజప్ప చెప్పారు. తామంతా చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంబంధించి విషయంలో చాలా హడావుడిగా ఉన్నామని తామే వచ్చి నోటీసులు తీసుకుంటామని పోలీసులకు బదులు ఇచ్చామని అందువల్ల వాటిని తీసు తీసుకునేందుకు పోర్టు పోలీస్ స్టేషన్కు వచ్చినట్లు చెప్పారు. తనతో పాటుగా హాజరైన నాయకులు అందరిపై 10 నుంచి 35 పైగా అక్రమ కేసులు ఉన్నాయని న్యాయం కోసం వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం జగన్ తమ పార్టీకి చెందిన అధినేత చంద్రబాబుతో పాటుగా రాష్ట్రంలో ఉన్న టీడీపీ నాయకులపై కావాలనే పోలీసుల చేత అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే జగన్ దుర్మార్గ పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు. తాము తీసుకున్న నోటీసులను న్యాయ పరంగా ఎదుర్కొంటామని రాజప్ప చెప్పారు. సీఎం జగన్ బెయిల్పై 10 ఏళ్ల నుండి ఉంటున్న విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లగా దాన్ని సుప్రీంకోర్టు వివరాలు ఏమిటంటూ అడగడాన్ని శుభపరిణాముగా రాజప్ప అభివర్ణించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలపై సి.బి.ఐ చేత సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

**- లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు**

**- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ విడుదల చేసిన నివేదిక దృష్ట్యా బ్యారేజీల భద్రత, మరమ్మత్తులను కేంద్ర జల సంఘం చేపట్టాలని విజ్ఞప్తి.**

**- ఇకనైనా ప్రాజెక్టు నిర్మాణ డి.పి.ఆర్ ను ప్రజల ముందు ఉంచాలి.**

**- భూనిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారం చెల్లించక పోవడం అసమర్థ పాలనకు నిదర్శనం.**

**- రీడిజైన్ పేరిట లక్ష కోట్లకు పైగా పెంచిన కాళేశ్వరం నిర్మాణ వ్యయంపై, ప్రజాధనం దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్.**

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, అవినీతి, అక్రమాలు తేటతెల్లం అయ్యాయని దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ సి.బి.ఐ చేత సమగ్ర దర్యాప్తు చేపట్టాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. ప్రాజెక్టులోని మేడిగడ్డ పిల్లర్లు కుంగడం, అన్నారం బ్యారేజీకి బుంగ పడడం, సుందిల్ల పటిష్టత, గతంలో మిడ్ మానేరు కొట్టుకు పోవడం, మల్లన్న సాగర్ కు భూకంపాల ముప్పు వున్నది అన్న నిపుణుల సూచనలను దాచి పెట్టడం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన డి.పి.ఆర్ ఈ రోజు వరకు కూడా ప్రజల ముందు ఉంచక పోవడం నేర సమానమని ఆయన అన్నారు. భూములని, ఆస్తులను, నివాసాలను, జీవనాధారాన్ని సర్వం కోల్పోయిన భూనిర్వాసితులకు ఈ రోజు వరకు కూడా చెల్లించాల్సిన పరిహారం చెల్లించక పోవడం తెరాస ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం అని తుమ్మనపల్లి దుయ్యపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు జరిగిన అవినీతి, అక్రమాలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ విడుదల చేసిన నివేదిక దృష్ట్యా మూడు బ్యారేజీల భద్రత, మరమ్మత్తులను కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కేవలం 18 వేల కోట్ల రూపాయలని చెప్పిన సంస్థను కాదని అప్పటి ప్రభుత్వం 40 వేల కోట్లకు

ఖరారు చేయగా తెరాస ప్రభుత్వం రీడిజైన్ పేరిట 88 వేల కోట్లకు పెంచి తద్వారా ఒక అదనపు టి.ఎం.సి.ని తరలించడానికి సమాంతరంగా మరో కాలువను 22 వేల కోట్లతో ఎలాంటి సమగ్ర ప్రాజెక్టు డి.పి.ఆర్ ప్రజల ముందు పెట్టకుండానే లక్ష కోట్లకు పైగా ఖర్చయ్యే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టడం అసమర్థ పాలనకు, ప్రజాధనం దుర్వినియోగానికి నిదర్శనం అని దీనిపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీసీలపై కపట ప్రేమ

**కాకినాడ** బి.సి.లంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తూ అదే బి.సి. వర్గాలపై వై.సి.పి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అణచివేసేందుకు కుట్ర పన్నుతోందని టిడిపి పెరిక సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ వనపర్తి భద్రి ఆరోపించారు. కాకినాడలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రజక సాధికారిత సమితి జిల్లా అధ్యక్షులు ఎ.వి.డి. మెంటారావు, నగర బి.సి. సెల్ అధ్యక్షులు వమ్మి బాలాజీ, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్లతో కలిసి భద్రి మాట్లాడారు. చంద్రబాబు పైన, బి.సి. వర్గానికి చెందిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పైన అక్రమ కేసులు బనాయించేందుకు ప్రభుత్వం చేస్తోన్న కుయుక్తులను వారు తీవ్రంగా ఖండించారు.

## అభివృద్ధికి కేరాఫ్ టీడీపీ

**గూడూరు** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని గూడూరు పట్టణ పరిధిలో ఏ వార్డులోకి వెళ్లిన సిమెంట్ రోడ్లు దర్శనమిస్తున్నాయి అంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో తాము ఏర్పాటు చేసిన రోడ్లు మాత్రమే అని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . తిరుపతి జిల్లా గూడూరు

తాను మున్సిపల్ చైర్మన్గా మరియు ఎమ్మెల్యేగా గూడూరు పట్టణ మరియు నియోజకవర్గ పరిధిలో చేసిన అభివృద్ధి పనుల వివరాలను వివరించారు . సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన టిటిటఇనీ గృహ సముదాయాలకు నిర్మిస్తే ఇప్పటివరకు లబ్ధిదారులకు వాటిని అందించలేదని పేర్కొన్నారు . రైతు బజార్లు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభమయ్యాయని తాను మున్సిపల్ చైర్మన్ గా గూడూరు పట్టణంలో రైతు బజార్ ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు ఇలా అన్ని ప్రాంతాల్లో తాను చేసిన అభివృద్ధిని వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్ భాస్కర్ రెడ్డి చెంచురామయ్య శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ దోపిడి దారుడు అరెస్టు

**నరసాపురం** పశ్చిమగోదావరి నరసాపురం పట్టణంలోని ఎస్ బి ఐ బజార్ బ్రాంచ్ లో మూడు రోజుల క్రితం పట్టపగలు సిబ్బంది ని కత్తితో బెదిరించి 6.50 లక్షలు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. పక్క ప్లాన్ గా ఈ దొంగతనానికి పాల్పడిన తానేటి సురేష్ బాబును నర్సాపురం మండలం రుస్తుం బాద్ గ్రామంలో అరెస్టు చేసినట్లు ఎస్పీ రవి ప్రకాష్ చెప్పారు. టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ రుస్తుంబాద్ గ్రామానికి చెందిన సురేష్ బాబు చెడు వ్యసనాలకు బానిసై అప్పుల పాలయ్యాడన్నారు. వాటిని తీర్చే మార్గం లేక బ్యాంక్ చోరీకి పాల్పడినట్లు ఎస్పీ చెప్పారు . సీసీ ఫుటేజ్, ఫింగర్ ప్రింట్స్, నిందితుడు వినియోగించిన కత్తిని ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుని అరెస్టు చేశామన్నారు.

## మదిని దోచే మంచు అందాలు

**పాడేరు** అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగి కొండల్లో మంచు సోయగం అబ్బురపరుస్తోంది. వంజంగి కొండలు సూర్య కిరణాల ప్రతిబింబంతో పర్యాటకులను మరింత ఆకట్టుకుంటున్నాయి. మదిని దోచే అందమైన మంచు ప్రకృతి అందాలు పర్యాటకులను మనస్సు దోచుంటున్నా యి.ఆహ్లా దబరిచే అందాలు ఓ వైపు భూతన స్వర్గాన్ని తలపించేలా సూర్యోదయం టూరిస్టులను కట్టిపడేస్తోం ది.అందాలు ఆస్వాదించేందుకు భారీగా పర్యాటకులు రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా సుధాకర్ గౌడ్

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ఆకనపల్లి సుధాకర్ గౌడ్ గారిని మండల బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి గా నియమించడం జరిగింది.మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నియామక పత్రాన్ని వారికి అందజేయడం జరిగింది.

నియామకం పట్ల ఆకనపల్లి సుధాకర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కి, మండల ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంల కమాన్ పూర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బిన్ రెడ్డి కిషన్ రెడ్డి ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి సర్పంచ్ కొండా వెంకటేష్ గుడిసెల సంపత్ మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, పలువురు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..!

**కమాన్ పూర్** మండలంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో శనివారం కమాన్ పూర్, ముల్కలపల్లి, పేరపల్లి గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ. పీ. ఎం శైలజా శాంతి తో పాటు కేంద్రాల నిర్వాహక గ్రామైక్య సంఘం అధ్యక్షురాళ్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన దాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీ. సీ లు శ్రీనివాస్, ఎల్లమ్మ, పుల్ల మహేశ్వరి, సత్య, సుమలత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం స్వాధీనం

**నందిగామ** కృష్ణా జిల్లా నందిగామ బైపాస్ రోడ్డు సమీపంలో సీఐ హనీష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు కారులో తరలిస్తున్న తెలంగాణ మద్యాన్ని నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చందర్లపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద లక్ష రూపాయలు విలువచేసే 528 క్వార్టర్ బాటిల్ షిఫ్ట్ కారు సీజ్ చేసామని సిఐ హనీష్ తెలిపారు. అక్రమంగా తెలంగాణ మద్యం ఆంధ్రలోకి తీసుకుని వచ్చి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో ఎస్ఐ పండు దొర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటం

**- డీలర్లకు శిక్షణతో రైతులకు మేలు...**

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**



**నందికొట్కూరు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయానికి పెద్ద పీఠం వేసిందని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షణాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశి శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం ప్రతి ఒక్క డీలర్ రైతులకు సకాలంలో పంటల పైన సలహాలు సూచనలు ఇచ్చి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు రైతులకు తెలియజేయాలని తెలిపారు. దేశి ప్రోగ్రాం ద్వారా డీలర్లకు అవగాహన కల్పించి తర్వాత వీరి ద్వారా రైతులకు వేసుకున్న పంటలకు ఏ మందులు వేసుకోవాలో వాటి గురించి క్షుణ్ణంగా శాస్త్రవేత్తలు వివరించిన విధంగా మీరు కూడా రైతులకు తెలపాలని అన్నారు .ప్రతి రైతు పండించిన పంటకు దిగుబడి ఎక్కువగా వస్తే బాగుంటుందని ఆశ పడడం జరుగుతుంది .కాబట్టి అందులో మీ పాత్ర ఎంతో కీలకమని ఆయన డీలర్లకు సూచించారు .ఈ ప్రోగ్రాం ద్వారా 40 మంది ఒక బ్యాచ్ గా తయారై 52 వారాలు శిక్షణ తరగతులు ముగించుకొని మీరు లైసెన్ కలిగిన డీలర్లుగా ఎన్నుకోబడతారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క డీలరు రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మీ యొక్క వ్యాపారాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నందికొట్కూరు పట్టణంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు .అదేవిధంగా డీలర్లు రైతులకు వ్యవసాయ చట్టాల పైన అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. చట్టాల పైన అవగాహన ఉన్నప్పుడు పంటను వేసుకున్నప్పుడు ఏ విధంగా నష్టపోయాడో ఆ సమయంలో ఆ చట్టం తెలియజేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రైతుల శ్రేయస్సుకోసం పనిచేయాలని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ప్రారంభించబడిన దేశి ప్రోగ్రాం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పిడి వరలక్ష్మి. మోహన్ రావు జిల్లా వ్యవసాయ అధికారి. విజయ శేఖర్ ఏడిఏ. వెంకటేశ్వర్లు. రామకృష్ణారావు మంజునాథ సుధాకర్ మధుమతి. పీర్ నాయక్ షేక్షావలి. గుజ్జల గౌరీశ్వర నాయుడు డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ విజయసాయిపై సీజేఐకు పురంధేశ్వరి ఫిర్యాదు

**హైదరాబాద్ :** ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, పదేళ్లుగా బెయిల్ పై ఉంటూ సీబీఐ, ఈడీ కేసుల విషయంలో షరతులు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై ఇప్పటికే 11 అభియోగాలు, పలు సెక్షన్ల కింద కేసులున్నాయని లేఖలో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరపాలని, బెయిల్ రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు లేఖతో పాటు 5 దస్త్రాలు, విజయసాయి కేసు వివరాలు, భూ కుంభకోణాలపై ప్రత్యేక కథనాలను జత చేశారు. జగన్, ఎంపీ విజయసాయి రెడ్డి అధికార అండతో పదేళ్లుగా బెయిల్ పై కొనసాగుతున్నారని, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, పదే పదే వాయిదాలతో విచారణకు రాకుండా ఉంటున్నారని పురంధేశ్వరి పేర్కొన్నారు. దీని వల్ల సుదీర్ఘ కాలంగా కేసులు పెండింగ్ లో ఉన్నాయని లేఖలో వివరించారు.

విజయసాయి తన బినామీలతో రాష్ట్రంలో కొన్ని డిస్టలరీలను నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని, ఈ అంశం వెలుగులోకి రాగానే, మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కేంద్ర హోంమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు. విజయసాయి ఆధారాలు తారుమారు చేసే నేర్పరి కలవారని ఇది వరకు సీబీఐ, ఈడీ దర్యాప్తు సంస్థలు పలు సందర్భాల్లో వెల్లడించిన వివరాల ద్వారా ఈ విషయం తెలుస్తోందని తన లేఖలో ప్రస్తావించారు. కేసుల్లో విజయసాయిని కింగ్ పిన్ గా దర్యాప్తు సంస్థ పేర్కొందని గుర్తు చేశారు

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి 2 ఏళ్లలో విజయసాయి అధికంగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారని పురంధేశ్వరి ఆరోపించారు. కొందరిని బెదిరించి వారి ఆస్తులను కబ్జా చేయించారన్నారు. విశాఖ దసపల్లా భూముల విషయంలో అభివృద్ధి ప్రాతిపదికన భూ యజమానులకు నామమాత్రపు వాటాతో స్వాధీనం చేసుకోవడంలో సూత్రధారిగా వ్యవహరించారని తెలిపారు. వీటిలో కొన్నింటిని తాను ప్రస్తావిస్తే విజయసాయి తనను బహిరంగంగానే మీడియా సమావేశాల్లో తనపై బెదిరింపులకు పాల్పడ్డారని లేఖలో ఫిర్యాదు చేశారు. విశాఖకు రాజధాని మార్పిడి గురించి సైతం ముందస్తు సమాచారంతో అక్కడ అధికంగా ఆస్తులు సంపాదించేందుకు ఎంపీ తన బెయిల్ ను ఉపయోగించుకున్నారని అన్నారు.

కేసుల నమోదు సమయంలో జగన్, విజయసాయి సాధారణ పదవుల్లో ఉన్నారని, ఇప్పుడు వారు అత్యున్నత పదవుల్లో ఉన్నారని గుర్తు చేశారు.

పదేళ్లుగా వ్యవస్థలోని అన్ని అవకాశాలను ఉపయోగించుకుని విజయసాయిరెడ్డి వంటి వారు నేరాల్లో భాగస్వాములుగా కొనసాగుతున్నందున ప్రజలు వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్నారని పురంధేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకా హత్య జరిగితే, అది గుండెపోటని ప్రెస్ మీట్ లో చెప్పిన తొలి వ్యక్తి విజయసాయి అని, ఆ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని సీజేఐను కోరారు. విజయసాయి రెడ్డికి సంబంధించిన అన్ని కేసుల వివరాలను పరిశీలించి, లేఖలో తాను ప్రస్తావించిన అంశాల్లో జోక్యం చేసుకుని ఎంపీ బెయిల్ తక్షణమే రద్దు చేయాలని లేఖలో కోరారు. వచ్చే 6 నెలల్లో ఈ కేసులన్నింటినీ ఓ కొలిక్కి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం తెలంగాణ ఎన్నికలకు

# గుమ్మంగా మారనుందా.?

ఖమ్మంలో పట్టు కోల్పోయినా ఇతర జిల్లాల్లో ఏకపక్షంగా గులాబీ పార్టీ సీట్లు సాధించటంతో రెండుసార్లు అధికారానికి ఇబ్బంది జరగలేదు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ పుంజుకుంది. మిగిలిన జిల్లాల్లో బీఆర్ఎస్‌తో హోరాహోరీగా తలపడుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది సెగ్మెంట్లలో ఈసారి పోటా పోటీ రాజకీయం కొనసాగుతోంది. జిల్లాలో ఎలాగైనా బీఆర్ఎస్‌ను దెబ్బ కొట్టాలని పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు కసితో ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఖమ్మం కాంగ్రెస్‌తే అన్న ధీమాతో ఉంది. ఖమ్మం నుంచి తుమ్మల, పాలేరు నుంచి పొంగులేటి పోటీ చేస్తున్నారు. కోరం కనకయ్య, తాటి వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ లో చేరారు. ఇక్కడ సామాజికవర్గాల ప్రభావం కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ, వైఎస్సార్టీపీ ఈసారి పోటీలో ఉండటం లేదు. ఈ రెండు పార్టీలకు చెందిన మద్దతు దారులు సానుభూతి పరులు కాంగ్రెస్ వైపు చూస్తుండటం ఆ పార్టీకి కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది.

### బీఆర్ఎస్‌కు పట్టు చిక్కేనా.?

వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు బెడిసికొట్టినట్లుగా కనిపించినా తాజాగా పొత్తు ఖాయం దిశగా అడుగులు పడుతున్నాయి. దీంతో జిల్లాలోని కొత్తగూడెం స్థానం సీపీఐకు దాదాపు ఖరారైంది. ఖమ్మం జిల్లా పైన కాంగ్రెస్ తొలి నుంచి గురి పెట్టింది. రాహుల్ గాంధీతో తొలి సభ ఇక్కడే నిర్వహించి ఎన్నికల సమరశంఖం పూరించారు. బీఆర్ఎస్‌లో కీలకంగా పని చేసిన నేతలు ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్దులుగా నిలిచారు. దీంతో బీఆర్ఎస్‌కు ఈసారి కూడా పట్టు చిక్కే ఛాన్స్ లేదంటున్నారు విశ్లేషకులు. మరోవైపు ఇద్దరు కీలక నేతలు బీఆర్ఎస్ నుంచి ఒక్కరు కూడా అసెంబ్లీలో అడుగు పెట్టకుండా చేస్తామని శపథం చేశారు. ఈ క్రమంలో గులాబీ నేతలు ఖమ్మంపై ప్రత్యేక దృష్టి పెట్టినా ఫలితం కనిపించడం లేదు. దీంతో ఆశలు వదులుకున్నట్లు కనిపిస్తోంది. ఈసారి పువ్వాడకు కూడా గెలుపు అంత ఈజీ కాదన్న అభిప్రాయం గులాబీ పార్టీలోనే వ్యక్తమవుతోంది. మొత్తంగా ప్రస్తుత పరిణామాలు జిల్లాలో మాత్రం పూర్తిగా కాంగ్రెస్ పైచేయి సాధిస్తుందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పది సీట్లు అధికారం డిసైడ్ చేయటంలో కీలకం కానున్నాయి. మరి బీఆర్ఎస్ ఇక్కడ తిరిగి పుంజుకునేందుకు ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందో కాంగ్రెస్‌ను ఎలా ఓడిస్తుందో చూడాలి.

# గుడ్ న్యూస్ చెప్పిన మోదీ

కోసం, వారి జీవనోపాధికి ఆసరాగా నిలించేందుకు ఈ పథకాన్ని కేంద్రం ఆవిష్కరించింది. ఈ స్కీమ్ కింద ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులందరికీ నెలకు ఉచితంగా ఒక్కో వ్యక్తికి 5 కేజీల ఆహార ధాన్యాలను అందిస్తోంది. ఈ ఆహార ధాన్యాలు ఎన్ఎఫ్ఎస్ఏ కింద తప్పనిసరిగా ఇవ్వాల్సినతో పాటు అదనం.పీఎంజీకేఏవై ఆత్మనిర్భర్ భారత్‌లో ఒక భాగం.. ఫేజ్ 1, 2లను ఏప్రిల్ 2020 నుంచి నవంబర్ 2020 వరకు అమలు చేశారు. ఆ తర్వాత మూడో దశను మే నుంచి జూన్ 2021 వరకు పొడిగించారు. నాలుగో దశ జూలై నుంచి నవంబర్ 2021 వరకు ఐదో దశ మార్చి 2022 వరకు, ఆరో దశ డిసెంబరు 22 వరకూ, ఏడో దశ ప్రస్తుతం కొనసాగుతుంది. ఈ పథకానికి అయ్యే ఖర్చును రాష్ట్రాలతో సంబంధం లేకుండా కేంద్రమే భరిస్తోంది.ఇక, ఎన్నికల ప్రచారం కాంగ్రెస్‌పై మోదీ విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం దేశంలోని పేదలను కాంగ్రెస్ మానసికంగా తారుమారు చేసిందని ప్రధాని ఆరోపించారు. 'కాంగ్రెస్ ఇచ్చిన 'గరీబీ హఠావో' నినాదాన్ని ఓట్ల కోసం పేదల భావోద్వేగాలను ఉపయోగించుకుంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు పేదరిక నిర్మూలనకే తాము అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. పేదరికాన్ని నిర్మూలించేందుకు 'గరీబ్ కళ్యాణ్ అన్న యోజన'ని ప్రవేశపెట్టి, 13.5 కోట్ల మందిని విజయవంతంగా పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చాం. మాకు పేదలే పెద్ద సమూహం. దీంతో పలు రాజకీయ పార్టీలు అసౌకర్యానికి గురయ్యాయి. పేదలు మోదీతో ఎలా స్నేహం చేస్తారని వారు ఆశ్చర్యపోతున్నారు దీంతో కొత్త ఆటను ప్రారంభించారు.. అదే కులతత్వం' మోదీ విమర్శించారు. గత ఐదేళ్లుగా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయలేదని దుయ్యబట్టారు. పేదలకు ఇళ్లు, 100 కంటే ఎక్కువ జన్ ఔషధి కేంద్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం మూసివేసిందని ధ్వజమెత్తారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం కాకుంటే రాష్ట్రం అధోగతి

వారితో ముచ్చటించారు. అడ్వొకేట్ ట్రస్ట్ రూ.500 కోట్లకు పెంచుతామని, న్యాయవాదులకు వైద్య బీమా కూడా పెంచుతామని ప్రకటించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో న్యాయవాదుల సేవలను కొనియాడారు. విద్యార్థులతో సమానంగా న్యాయవాదులు పోరాడారని ప్రశంసించారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే తమకు విజయం దక్కేలా చేస్తుందని అన్నారు. 'న్యాయవాదులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కరోనా సమయంలో కాపాడిన వ్యక్తి, 250 మంది అడ్వకేట్లకు సముచిత గౌరవం కల్పించిన సీఎం కేసీఆర్ ఎవరి మీదనో ఎందుకు ఆధార పడాలి. కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉంటుంది.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో ఒక్క పైసా ఆశించకుండా తమకు అండగా నిలబడ్డ న్యాయవాదులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

### అభివృద్ధి వారికి కనిపించట్లేదు

హైదరాబాద్ లో ఉంటే అమెరికాలో ఉన్నట్లుందని రజినీకాంత్ అన్నారు. ఇక్కడ ఇల్లు కొనుగోలు చేయాలని అనిపిస్తోందని ఓ బీజేపీ నేత అన్నారు. హైదరాబాద్ లో అభివృద్ధి అందరికీ కనిపిస్తోంది కానీ ప్రతిపక్షాలకు కనిపించడం లేదు. కేసీఆర్ మళ్లీ గెలవకుంటే హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. కేసీఆర్ ను ఓడించేందుకు అంతా ఏకమవుతున్నారు. తెలంగాణ సీఎం ఎవరనేది ప్రజలు నిర్ణయించాలి. మోదీ, రాహుల్ కాదు. ఈ ఎన్నికల పోరాటం ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్యే జరుగుతోంది.' అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో సమ్మిళిత వృద్ధి ఉందని, రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రూ.10 లక్షల కోట్లకు చేరాయని, 24 వేల కొత్త పరిశ్రమలు తెలంగాణకు వచ్చాయని వివరించారు. 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చి, వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని కొనియాడారు.

### సింహం సింగిల్ గానే వస్తుంది

సీఎం కేసీఆర్ సింహం లాంటి వారని, సింగిల్ గానే వస్తారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాం కాబట్టే స్వేచ్ఛగా ఓట్లు అడగ గలుగుతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదని, గతంలో నెహ్రూ, ఇందిరతోనూ కొట్లాడారని, ఇప్పుడు మోదీతో కొట్లాడుతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో సీఎంలు దొరికారని, కానీ ఓటర్లే దొరకలేదని ఎద్దేవా చేశారు. 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కరెంట్ సమస్యను పరిష్కరించలేక పోయిందని, పదవులు తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. పాలన మారితే మొత్తం గందరగోళం అవుతుందని, కొత్త వాళ్లకు అర్థమయ్యే సరికి ఉన్న కాలం గడిచిపోతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పరిస్థితి పూర్తిగా అర్థం చేసుకున్న వాళ్లు వస్తేనే మళ్లీ అభివృద్ధి బాగుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

స్థానికులే అయినప్పటికీ చాలామంది స్థానికేతరులుగా గుర్తింపు పొందాల్సి వస్తోంది. దీన్ని అధిగమించేందుకు 10వ తరగతి నుంచి 7వ తరగతి వరకు విద్యార్హత స్థాయిని తగ్గించడం వల్ల ఎక్కువ మంది స్థానికుల కోటా పరిధిలోకి చేరుతారు. ఆ ప్రకారం వారికి ఉద్యోగ, ఉన్నత విద్య ప్రవేశాల్లో అవకాశాలు లభిస్తాయి.

### మరో రెండు జోన్లు

రాష్ట్రంలో జోన్ల వ్యవస్థలోనూ మార్పులు తీసుకొస్తూ మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం జోన్-1 కింద ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలున్నాయి. జోన్-2లో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలు, జోన్-3 కింద గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, జోన్-4 కింద చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలున్నాయి. రెండు జోన్లను అదనంగా పెంచడం వల్ల కొత్త జిల్లాలు జోనల్ వ్యవస్థలోకి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు మల్టీ జోన్లు ఉన్నాయి. ఒక జోన్ కింద ఉమ్మడి ఆరు జిల్లాలు, మరో జోన్ కింద ఉమ్మడి ఏడు జిల్లాలు ఉన్నాయి. వీటికి అదనంగా మరో రెండు మల్టీ జోన్లు రానున్నాయి. దీనివల్ల ప్రాంతీయ కార్యాలయాలు అదనంగా వస్తాయి. స్థానికతకు సంబంధించిన విద్యార్హతల తగ్గింపు, జోన్ల పెంపుపై మంత్రిమండలి నిర్ణయాన్ని రాష్ట్రపతి ఆమోదించాల్సి ఉంది. రాష్ట్రపతి ఉత్తర్వులు 610 జీఓ ఆధారంగా చర్యలు తీసుకుంటున్నందున ప్రతిపాదిత కొత్తమార్పులకు అక్కడే ఆమోదం లభించాల్సి ఉంటుంది. అయితే ఇది లాంఛనప్రాయమే.

### ఇవి కూడా

ఏపీ మంత్రివర్గం ప్రభుత్వ సర్వీసులకు లోకల్ కేడర్స్ అండ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ డ్రాఫ్ట్ ఆర్డర్-2023కూ ఆమోదించింది. డిస్ట్రిక్ట్ కేడర్‌గా టీచర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వారి సమానస్థాయి ఉద్యోగులు ఉంటారు.

జోనల్ కేడర్‌గా జూనియర్ అసిస్టెంట్లు, ఆపైన ఉన్నవారు.. మల్టీజోన్ పరిధిలో సెకండ్ లెవల్ గెజిటెడ్ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ స్థాయివారు, స్టేట్ లెవల్ కేడర్ ఉద్యోగులంతా మల్టీ జోనల్ పరిధిలోకి వస్తారు. అయితే ఏపీ సెక్రటేరియట్, హెచ్‌వోడీలు, రాష్ట్రస్థాయి సంస్థలు, కేపిటల్ ఏరియాలో పోలీసు కమిషనరేట్‌ను మినహాయింపునిచ్చారు. దీనివల్ల 95 శాతం పోస్టులు స్థానికులకే లభించే అవకాశం ఉంటుంది.

## లిక్కర్ స్కాంలో కవిత నెంబరూ వస్తుంది

ఆయన ప్రశ్నించారు. కవిత పేరు ఢిల్లీ లిక్కర్ కేసులో ఉందన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ మంచి చేస్తారని అనుకుంటే ఆయన కూడా నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. 10 ఏళ్ల తర్వాత ఇప్పుడు పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. జాతీయ రాజకీయాలు కేసీఆర్ చేద్దామనుకుంటే లిక్కర్ కేసులో కవిత జాతీయ స్థాయి వార్తల్లో నిలిచారంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఎంత తిన్నా సరిపోలేదని బిడ్డను ఢిల్లీకి పంపాడు కేసీఆర్ అంటూ కేంద్రమంత్రి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ మొదట బయటపడినప్పుడు అనురాగ్ ఠాకూరే ఎక్కువగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవారు. దర్యాప్తు సంస్థల కన్నా ముందుగా అనురాగ్ ఠాకూరే ఎవరు ఎప్పుడు అరెస్టవుతారు ఎవరు ఎలా అవినీతికి పాల్పడ్డారో చెబుతూ ఉండేవారు. దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ నా లేకపోతే బీజేపీనా అనే విమర్శలు వచ్చిన తర్వాత వెనక్కి తగ్గారు. సౌత్ లాబీ నుంచి కవిత కీలక పాత్ర పోషించారని దర్యాప్తు సంస్థలు తేల్చాయి. చార్జిషీట్లు దాఖలు చేశాయి. మిగతా నిందితులు అందర్నీ అరెస్టు చేశారు. వారిలో దాదాపు అందరూ అప్రూవర్లుగా మారారు. ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా ఉన్నారు. ఆమె తనపై విచారణ జరగకుండా ఈడీ విచారణకు పిలవకుండా సుప్రీంకోర్టుకు వెళ్లి రెండు నెలల పాటు రిలీఫ్ తెచ్చుకున్నారు. దీంతో ప్రస్తుతం ఈ కేసు విచారణ ఆగింది. నవంబర్ నెలలోనే కవిత పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరవింద్ కేజ్రీవాల్ పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయనకు ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసింది. కానీ కేజ్రీవాల్ విచారణకుహాజరు కాలేదు. హాజరు అయితే అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో ఆయన హాజరు కాలేదని చెబుతున్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నానని అది తప్పుడు కేసు అని ఈడీకి లేఖ రాసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఈడీ ఈ కేసులో ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో అనురాగ్ ఠాకూర్.. కవితనూ వదిలేది లేదని హెచ్చరికలు జారీ చేయడం రాజకీయవర్గాల్లో కొత్త చర్చకు కారణం అవుతోంది.

## సీఎం అసమర్థ పాలనలో గాలిలో దీపంలా ప్రజారోగ్యం

రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి సొంత జిల్లాలోనే ఈ పరిస్థితి ఇలా ఉంటే, అల్లూరి జిల్లా వంటి మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు ఇక దేవుడే దిక్కని లోకేశ్ ఎద్దేవా చేశారు. 'కరోనా విజృంభణ సమయంలో ఆక్సిజన్ సరఫరా వైఫల్యం కారణంగా కళ్లెదుటే, వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం కళ్లారా చూశాం. జగన్ దివారా కోరు పాలనా పుణ్యమా అని కర్నూలు, అనంతపురం బోధనాస్పత్రుల్లో దూది సైతం అందుబాటులో లేని దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఇంతటి దారుణ పరిస్థితులుంటే తమ హయాంలో వైద్య, ఆరోగ్య రంగం వెలిగిపోతుందని, జగనన్న సురక్ష పేరుతో ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నామని సీఎం గొప్పగా చెబుతున్నారు.' ఇలాంటి వ్యక్తిని సైకో అని కాక మరేమనాలి? అంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, రాష్ట్రంలో నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న వెనుకబడిన గ్రామాల్లో ఏ ఒక్కరికి అనారోగ్య సమస్య వచ్చినా, నాగార్జున సాగర్ జలాశయం పక్కనే ఉన్న విజయపురి సౌత్ కమ్యూనిటీ ఆస్పత్రే దిక్కు. కానీ, ఇక్కడ గత మూడేళ్లుగా చెట్టు కిందే వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని సొంత జిల్లాలోనే ఈ పరిస్థితి నెలకొందని విమర్శలు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న భవనం సరిపోవడం లేదని, కొత్త భవనానికి 2021, జనవరిలో శంకుస్థాపన చేసి రూ.5.32 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించారు. అయితే, మూడేళ్ల నుంచి నిర్మాణం జరుగుతున్నా ఇంకా 40 శాతం పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. ప్రస్తుతం సాగర్ డ్యాం క్వార్టర్స్ లో ఆస్పత్రి నడుస్తోంది. వైద్య సిబ్బంది 10 పడకలు ఆరుబయటే వేసి రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఈ దృశ్యాలు వైరల్ కాగా, టీడీపీ విమర్శిస్తోంది.

### కేబినెట్ భేటీపైనా

రాష్ట్రంలో కరువు పరిస్థితిపై చర్చించని మంత్రి వర్గ సమావేశం ఎందుకని లోకేశ్ మండిపడ్డారు. 400 మండలాల్లో కరువు పరిస్థితి ఉంటే కేవలం 100 మండలాల్లోనే కరవు ఉందని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. వర్షాభావ పరిస్థితులపై భేటీలో సమీక్షించకపోవడం సీఎం జగన్, మంత్రుల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. 'వందేళ్లలో ఈ ఏడాదే తక్కువ వర్షపాతం అని గణాంకాలు చెబుతున్నాయి. కర్నూలు జిల్లాలో కరువు కారణంగా ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. తప్పుడు కేసుల్లో ప్రతిపక్ష నేతలను ఇరికించడంపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు. కరువు నివారణ చర్యలపై శ్రద్ధ లేదు. యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.' అని లోకేశ్ పేర్కొన్నారు.

## సెంటిమెంట్ తప్పని కేసీఆర్

పూజలు నిర్వహించారు. అయితే, ప్రతిసారి ఎన్నికల సందర్భంగా కేసీఆర్ నామినేషన్ వేయడానికి ముందు ఈ ఆలయాన్ని సందర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆలయానికి చేరుకున్న కేసీఆర్ కు మంత్రి హరీష్ రావు స్వాగతం పలికారు. అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం కేసీఆర్ వేంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించారు. స్వామి వారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు చేశారు. నామినేషన్ పత్రాలను స్వామి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈసారి గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కేసీఆర్ బరిలో నిలిచారు. ఈ నెల 9న ఉదయం గజ్వేల్ లో, మధ్యాహ్నం కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు.

### కేసీఆర్ సెంటిమెంట్

సీఎం కేసీఆర్ కు కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం సెంటిమెంట్. ఏ ఎన్నికలు వచ్చినా ఇక్కడ పూజలు చేసిన తర్వాతే ఆయన నామినేషన్ వేస్తారు. సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు సైతం ఎన్నికల సమయంలో ఇక్కడి వెంకన్నకు దర్శించుకొని స్వా మి వారి సన్నిధిలో నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కోనాయిపల్లి వెంకన్నకు పూజలు చేసిన ప్రతిసారీ కేసీఆర్ ను విజయం వరించింది. కేసీఆర్ ఏ పని తలపెట్టినా కచ్చితంగా పూజలు చేస్తారు. ఆయనకు భక్తి భావం ఎక్కువ. యజ్ఞ యాగాలు కూడా చేయిస్తుంటారు. ఆయన వాస్తును కూడా ఎక్కువగా నమ్ముతారు. ఈ కారణంగానే ఆయన కొన్ని భవనాల రూపురేఖలు కూడా మార్చారని చెబుతారు. ఇవన్నీ ఓ ఎత్తైతే కోనాయిపల్లి వెంకటేశుని దర్శనం వెనుక ఓ పెద్ద చరిత్రే ఉంది. 38 ఏళ్లుగా ఆయన ఈ సెంటిమెంట్ ను కొనసాగిస్తున్నారు.

### 1985లో తొలిసారిగా

1983లో తొలిసారిగా టీడీపీ నుంచి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే, కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆలయం చాలా శక్తిమంతమైనదనీ, అక్కడ పూజిస్తే మంచి ఫలితం ఉంటుందని సన్నిహితులు సూచించారు. ఈ క్రమంలో 1985లో మధ్యంతర ఎన్నికలు రాగా, అప్పుడు కోనాయిపల్లి వెంకన్నను దర్శించి, ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ వేశారు. ఆ ఎన్నికల్లో గెలుపు వరించడంతో అది ఆయనకు బలమైన సెంటిమెంట్ గా మారింది. అప్పటి నుంచి ప్రతిసారీ ఎన్నికలప్పుడు ఇలాగే చేస్తున్నారు. 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018లో జరిగిన ఎన్నికల సమయంలో ఈ ఆలయంలోనే నామినేషన్ పత్రాలకు పూజలు చేసిన అనంతరం నామినేషన్ వేసి విజయం సాధించారు. 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన కేసీఆర్.. ఆ తర్వాత ఈ ఆలయంలోనే పూజలు చేసి టీఆర్ఎస్ పార్టీని సైతం ప్రకటించారు.

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు

అందుకోవాలని కాంగ్రెస్ గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నది. తెలంగాణ అంశంతో ఈ రెండు పార్టీలకు సంబంధం ఉన్నది. తెలంగాణ క్రెడిట్‌ను కాపాడుకోవడానికే ఈ రెండు పార్టీలు తొలుత ప్రయత్నాలు చేశాయి. ఇప్పటికీ ఈ క్రెడిట్ గురించి ఉభయ పార్టీలు తీవ్రంగా పోటీపడుచున్నాయి. ఇదిలాఉండగా ఈ విషయంలో బీజేపీ కి చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. బీఆర్ఎస్‌ను ఢీకొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో బీజేపీ లేదు. కానీ, కాంగ్రెస్‌కు అది సాధ్యమే. అందుకే చాలా కాలం క్రితం నుంచే బీఆర్ఎస్ అధినేత కాంగ్రెస్‌కు చెక్ పెట్టే ప్రయత్నాలు చేశాడని, అందుకోసం బీజేపీ కూడా కొంత పుంజుకునే వాతావరణం ఏర్పాటు చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ పుంజుకుంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ కూడా చీల్చడంతో కాంగ్రెస్ బలహీనపడుతుందనే ఆయన వ్యూహంగా ఉందనేది విశ్లేషకుల మాట. కొన్నాళ్ల క్రితం వరకు పరిస్థితులు అలాగే ఉండేవి. కానీ, ఇప్పుడు పరిశీలిస్తే ఈ అంచనాలు తప్పినట్టుగా కనిపిస్తాయి. ఇప్పుడు బీజేపీ అనుకున్న స్థాయిలో లేదు. కాంగ్రెస్ కర్ణాటక విజయంతో రెట్టింపు వేగంతో దూకుడు మీదున్నది. దానికి తోడు వామపక్షాలు, వైఎస్సార్టీపీ వంటి పార్టీలు కూడా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంతో బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైంది. కాంగ్రెస్ పార్టీలో విలీనం ప్రతిపాదన నుంచి ఇప్పుడు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా జరిగి కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా వైఎస్ షర్మిలా మద్దతు ప్రకటించారు. వై.ఎస్. అభిమానులు, ఆంధ్ర సెటిలర్ల ఓటు బ్యాంకును కాంగ్రెస్ వైపు మొబిలైజ్ చేయడానికి ఎంతో కొంత ఈ మద్దతు కాంగ్రెస్‌కు కలిసి వస్తుంది. జనసేనతో బీజేపీ పొత్తు పెట్టుకున్నా ఆంధ్రా సెటిలర్ల ఓట్లను కొల్లగొట్టే అంశంపై సంశయాలే ఉన్నాయి. సుమారు 25 స్థానాల్లో సెటిలర్ల ఓట్లు పరిగణనలోకి తీసుకోదగిన స్థాయిలో ఉన్నాయి. సీపీఎం పోటీ చేసే సీట్లు ప్రకటించినా పొత్తు తెగిపోలేదని, ఉభయ పార్టీల జాతీయ నేతలు చర్చలు జరుపుతున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. ఒక వేళ వామపక్షాలు కూడా కాంగ్రెస్ వెంటే ఉంటే సెక్యులర్ల ఓటు కూడా కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇక టీటీడీపీ పోటీ నుంచి తప్పుకోవడం పరోక్షంగా కాంగ్రెస్‌కే కలిసి వస్తుందని చెబుతున్నారు. ఈ పరిణామాలతో ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు సంఘటితమయ్యే ముప్పు ఉన్నది. ఎక్కువ పార్టీలు కాంగ్రెస్ వైపు నిలబడటంతో ఆ ఓట్లను బీజేపీ చీల్చే అవకాశాలు సన్నగిల్లు తున్నాయి. దీంతో గులాబీ దళంలో కొంత కలవరం మొదలైనట్టు ప్రచారం మొదలైంది.

# గేరు మార్చనున్న బండి సంజయ్

క్షేత్రస్థాయిలోకి వెళ్తున్నారు. కాగా శుక్రవారం నుంచే నామినేషన్ల పర్వం కూడా మొదలవటంతో అభ్యర్థులు గేరు మార్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ కూడా జోరు ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అయితే నామినేషన్ దాఖలు చేసిన తర్వాత టాప్ గేర్‌లో వేయనున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్‌ను ఎమ్మెల్యేగా బరిలో దిగుతోన్న బండి సంజయ్ కుమార్.. ఈ నెల 6న నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. ఆ తర్వాతి రోజు నుంచి కరీంనగర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేయనున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ టౌన్ నుంచి ఈ పాదయాత్ర ప్రారంభించనున్నట్లు శ్రేణులు చెప్తున్నాయి. ఒకవైపు కరీంనగర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూనే మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం కూడా చేసేందుకు ప్లాన్ సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా హెలికాప్టర్ ద్వారా సుడిగాలి పర్యటన చేసేందుకు బండి సంజయ్ ప్రణాళికలు రెడీ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ సుడిగాలి పర్యటనను 8వ తేదీన ప్రారంభిస్తారాని తెలిస్తోంది. అయితే సిరిసిల్ల, నారాయణపేట నియోజకవర్గాల పర్యటనతో సుడిగాలి పర్యటనకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. బుల్లెట్ ప్రూఫ్ కారు భద్రత నడుమ బండి సంజయ్ ప్రచారం సాగనుందట.

# బీజేపీ-జనసేన పొత్తు ఖరారు

సంజయ్, సోయం బాపూరావు, ధర్మపురి అర్వింద్ బరిలో నిలుస్తుండగా.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యాక్షురాలు డీకే అరుణ పోటీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌పై ఈటల రాజేందర్ బరిలోకి దిగుతున్నారు. ఆయన తని సిట్టింగ్ స్థానమైన హుజూరాబాద్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. కేసీఆర్ పోటీ చేసే మరో స్థానమైన కామారెడ్డికి అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఇక ఇప్పటికే 88 అభ్యర్థులను ప్రకటించగా ప్రస్తుతం జనసేనకు 11 సీట్లు కేటాయించారు. దీంతో మ్తొత్తం 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. మ్తొత్తం 119 అసెంబ్లీ స్థానాలకు గానూ మిగిలిన 20 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. త్వరలోనే ఈ కసరత్తు పూర్తి చేసి అభ్యర్థులను ప్రకటించేందుకు కమలం పార్టీ కసరత్తు చేస్తోంది.

## తృటిలో తప్పిన ప్రైవేట్

# ట్రావెల్ బస్సు ప్రమాదం

**విశాఖపట్నం** విశాఖపట్నం నగరంలో శనివారం ఉదయం ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు ప్రమాదం తప్పింది. మెక్సి పికప్ వాహనం అడ్డుగా రావడంతో తప్పించబోయి ప్రమాద అంచుల్లోకి ట్రావెల్ బస్సు వెళ్లింది. బస్సు డ్రైవర్ చాకిచెక్యంగా బస్సును నిలిపాడు. ఈ ఘటన విశాఖ విమానాశ్రయం వద్ద ఎన్ హెచ్ 5 రోడ్ లో జరిగింది. విశాఖపట్నం నుంచి విజయవాడ బయలుదేరిన ఓ ప్రైవేట్ ట్రావెల్ శ్రీ పద్మావతి బస్సు విశాఖ విమానాశ్రయం కి వచ్చేసరికి అడ్డుగా మాక్స్ పికప్ వాహనం రావడంతో తప్పించకపోయి రోడ్డు పక్కకు బస్సు ఒరిగిపోయింది.. డ్రైవర్ చాకిచెక్యంగా వ్యవహరించి బస్సును అదుపు చేశాడు. ఈ బస్సులో సుమారుగా 40 మంది ప్రయాణం చేస్తున్నట్లు తెలుస్తుంది..

## జగనన్న గోరుముద్దల పథకం

# ఆదివాసి గిరిజన బిడ్డలకు ఇవ్వాలి

**అనకాపల్లి** రోలుగుంట మండలం ఆర్ల పంచాయితీ పిత్రి గడ్డ కొండ శిఖర గ్రామంలో ప్రత్యామ్నాయ పాఠశాల. ఆగస్టు నెలలో జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. పిత్రి గడ్డ. నీలు బంధ. గ్రామాల్లో 50 మంది జనాభాఖుఉ కొందు ఆదివాసి గిరిజల్లవి మా రెండు గ్రామా 19 మంది పిల్లలు ఒకటి నుండి మూడో తరగతి వరకు పిల్లలు నిమిత్తం సెప్టెంబర్ నెలలో స్కూలు ప్రారంభించడం జరిగింది.

ప్రారంభించిన వెంటనే బ్యాగ్ లో పుస్తకాలు. పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. కానీ జగనన్న గోరుముద్దల పథకం. మధ్యాహ్నం భోజనం పథకం నేటికీ ఇవ్వలేదు . పిల్లలు ఇంటి వద్ద నుండే భోజనాలు తీసుకెళ్లి పరిస్థితి. ఇప్పటికైనా. జిల్లా కలెక్టర్ గారు విద్యాశాఖ అధికారులు స్పందించి మా పిల్లలకు మధ్యాహ్నం భోజనం పథకం వర్తింపచేయాలని. నాన్ షెడ్యూ గిరిజనులైన మాకు కొండ శిఖరం పై ఉంటామని. మాకు ఎటువంటి విషయాలు తెలియవు అని. మా అమ్మాయి కత్వాన్ని ఆసరా చేసుకుని. అధికారులు స్కూల్ ఏర్పాటు చేసి నేటికీ రెండు నెలలు అవుతున్న. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. మేము పంచాయతీ కేంద్రానికి వెళ్లాలంటే 8 కిలోమీటర్ కొండ శిఖరం నుండి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి. అక్కడికి వెళ్తే అధికారులు ఎవరూ ఉండరు గ్రామ సచివాలయానికి వెళ్లాలంటే 15 కిలోమీటర్ల వస్తుంది. కొండపై ఉన్నామని మాకు ఎటువంటి విషయాలు తెలివైన అనుకుంటున్నారు. ఇప్పటికైనాప్రభుత్వ ఇస్తున్న జగనన్న గోరుముద్దల పథకాన్ని ఇవ్వ పడుకో ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో మీ ఆదివాసులు ఉన్నాము ఆదివాసి గిరిజన విద్యార్థి తల్లిదండ్రులు వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది విద్యార్థి తల్లిదండ్రులు కొర్ర కృష్ణ. కొర్ర కొండబాబు కొర్ర సన్యాసిరావు కుర్ర లైకోన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే ఎంఈఓ కార్యాలయం వద్ద తల్లిదండ్రులు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మట్టి మాఫియాపై తుమ్మల మండిపాటు

**ఖమ్మం** ఖమ్మం నగరంలో అరాచకం రాజ్యమేలుతుందని ఇసుక నుండి మట్టి దాకా దోపిడి దొంగల పాలయ్యిందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు.ఖమ్మం 50 డివిజన్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల మాట్లాడుతూ ప్రస్తుతం సామాన్యుడు ఒక ప్లాటు కొనుక్కుంటే దాన్ని కూడా ఎపుడు ఎవరొచ్చి కబ్జా చేస్తారోనని బిక్కు బిక్కుమంటూబతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని,నగరంలో అన్ని మాఫ్ఫియాలతో పాటు కొత్తగా ట్రాన్స్ పార్ట్ మాఫియా కూడా వెలుగులోకి వచ్చిందని ఈ దుర్మార్గపు పాలన నుండి ఖమ్మం నగర ప్రజలు బయట పడాలంటేనవంబర్ ముప్పైన జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని తుమ్మల కోరారు.

## దళిత యువకుడిపై దాడి..దళిత సంఘాల ధర్నా

**కంచికచర్ల** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాంద్రు శ్యామ్ కుమార్ ను మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రధాన అనుచరుని కొడుకు హరీష్, అతని అనుచరులు నాలుగుగంటలపాటునిర్బంధించి, దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే, సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారని దళిత సంఘాలు ఆరోపించాయి. ఘటనలకుబాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ శనివారం రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కంచికచర్ల దగ్గర హైవే దిగ్బంధం చేసి నిరసన ధర్నా కు దిగారు. దాంతో హైవేమొత్తం రెండు వైపులా దాదాపు 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోవడం జరిగింది.

## బయటపడ్డ

# బీఆర్ఎస్‌లో వర్గపోరు

**కామారెడ్డి** కామారెడ్డిలో అధికార బీఆర్స్ లో లుకలుకలు బయటపడ్డాయి. తాజాగా మాచారెడ్డి జెడ్పిటిసి రాం రెడ్డి పై ఎంపిపి నర్సింగ్ రావ్ దాడి చేసారు. బీఆర్ఎస్ అధిష్టానం చుక్కపూర్ గ్రామ బాధ్యతలు జడ్పిటిసిరాంరెడ్డి కి కేటాయించింది. ఆ ఊర్లో ఎంపిపి నర్సింగ రావ్ ప్రచారం చేయడంతో వివాదం చేలరేగింది. ఆగ్రహంతో జడ్పిటిసి పై ఎంపిపి దాడికి దిగారు. దాడి ని నిరసిస్తూ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇంటి వద్ద జడ్పిటిసి వర్గీయులు నిరసనకు దిగారు.

## ఆర్ఆర్ఆర్ బాధిత రైతు నామినేషన్ దాఖలు

**యాదాద్రి భువనగిరి** భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థిగా రాయగిరి కి చెందిన రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతు అవిశెట్టి పాండు యాదవ్ మొదటి నామినేషన్ శనివారం దాఖలు చేసారు. ఈనెల 8వ తేదీన దాదాపు 50 మంది రైతులు నామినేషన్ దాఖలు చేయడానికి సిద్ధమయ్యారని సమాచారం.

## గుంటూరు కారం సినిమా నుంచి లీకైక మసాలా బిర్యానీ పాట



మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' నుండి ఒక పాట లీక్ అయింది. సాంఘీక మాధ్యమంలో ఈ పాటలో ఒక చిన్న బిట్ వైరల్ అవుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం సమకూరుస్తున్నాడు. ఎందుకో ఈ సినిమా మొదలైన దగ్గరనుంచీ వార్తల్లో ఉంటూ వస్తోంది. షూటింగ్ చాలాసార్లు పోస్టుపోన్ అవటం, మధ్యలో కథానాయకురాలి మారటం, తరువాత ఛాయాగ్రహకుడు మారిపోవటం, ఇలా ఈ సినిమా వార్తల్లో ఉంటూ వస్తోంది. మహేష్ బాబు అభిమానులు ఈ సినిమా నుండి ఎప్పుడు మొదటి పాట విడుదలవుతుందా అని ఎదురుచూస్తూ వున్న సమయంలో ఇందులోంచి ఒక పాట లీక్ అవటం, అందులో ఒక బిట్ వైరల్ అవటంతో మళ్ళీ ఈ సినిమా వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకి సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మాత, శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు కాగా, ఇందులో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, రావు రమేష్, మురళి శర్మ ఇంకా చాలామంది నటులు వున్నారు. దర్శకుడు త్రివిక్రమ్ పుట్టినరోజు ఈనెల 7వ తేదీన ఈ సినిమా నుండి ఏదైనా ఒకటి విడుదల చెయ్యాలని చిత్ర నిర్వాహకులు అనుకున్నారు, అందులో పాట అయితే బాగుంటుంది అని కూడా అనుకున్నారు. ఇంతలోపే ఇలా లీక్ అవటంతో ఈ పాటనే 7వ తేదీన విడుదల చేయొచ్చు అని కూడా ఒక వార్త నడుస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు అనిరుధ్ ఈ 'గుంటూరు కారం' లో ఓ పాట పాడాడు. ఇప్పుడు లీక్ అయిన పాట 'మసాలా బిర్యానీ' అనేది అతను పాడిందే. అయితే ఇలా లీక్ అయిన పాట 'మసాలా బిర్యానీ' బావుందని మహేష్ బాబు అభిమానులు అంటున్నారు.

# అలా వచ్చే హీరోయిన్స్ నాకు అవసరం లేదు

## సినిమా తరువాత జరిగే కార్యక్రమాలకు నేను దూరం : అనసూయ



అనసూయ భరద్వాజ్ చాలా ప్రాముఖ్యం వున్న వ్యక్తి, యాంకర్‌గా, నటిగా హోస్ట్ గా ఇలా చాలా పేరు సంపాదించింది. అనసూయ ఇప్పుడు వైవిధ్యమైన పాత్రల్లో చాలా సినిమాల్లో మెప్పిస్తోంది. అందులో 'రంగస్థలం'లో రంగమ్మత్తగా చేసిన పాత్ర మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇప్పుడు సినిమాల్లో ఎక్కువ బిజీ గా ఉంటూ చాలా సినిమాలు చేస్తోంది. అయితే ఆమెకి మొదట్లో చాలా సినిమాల్లో హీరోయిన్స్ ఛాన్స్ ఎందుకు రాలేదో అనే విషయం కూడా చెప్పింది అనసూయ. ఈ విషయాలని ఒక యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూ లో చెప్పింది అనసూయ. 'అత్తారింటికి దారేది' ఒక పాట కోసం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చాలామంది చేత అనసూయకి చెప్పించారు. కానీ అనసూయ ఆ సినిమా చెయ్యను అని చెప్పేసింది. అందులో చాలామంది కథానాయికలు వున్నారు, ఆ గుంపులో నేనెందుకు చెయ్యడం అని చెయ్యలేదుట. అప్పట్లో పవన్ కళ్యాణ్ అభిమానులు ఆమెని ట్రోల్ చేశారు కూడా. ఆ తరువాత ఆమె త్రివిక్రమ్ శ్రీనివాస్ కి సారీ చెప్పిందట. ఎందుకంటే అప్పుడు ఆమె ఆ పాట చెయ్యను అనే చెప్పే విధానం తప్పు అని అందుకని సారీ చెప్పాను అని అనింది. అయితే అప్పట్లో తనకి లౌక్యం తెలియదు అని, మనసులో ఏది అనుకుంటే, ఏది చెప్పాలి అనుకుంటే అది చెప్పేస్తా అని, ఇప్పుడు కొంచెం నేర్చుకున్నాను అని చెప్పింది. అయితే తాను ఏమి చెప్పాలని అనుకున్నానో అది చెప్పేస్తా కానీ, ఇంతకు ముందులా కాకుండా కొంచెం మార్చి చెప్తా అని అనింది. ఏదైనా ఒక ఇష్యూ మీద తాను చెప్పాలనుకున్నది మొహమాటం లేకుండా చెప్తాను అని కూడా చెప్పింది అలాగే తనకి హీరోయిన్ ఛాన్సెస్ కూడా ఎందుకు రాలేదు అన్న విషయం కూడా చెప్పింది. సినిమా తరువాత జరిగే కార్యకలాపాలకు నేను వ్యతిరేకం అని, అందుకే రాలేదని చెప్పింది. తాను పార్టీలకు దూరం అని చూపుతో, ఆలా వెళితేనే హీరోయిన్ ఛాన్సెస్ వస్తాయి అని అనుకోని కొన్నిసార్లు ట్రై చేసి వెళ్ళాను కూడా, కానీ అది నాకు నప్పదు అని తెలిసి దూరంగా వున్నా. అలా చాలా హీరోయిన్స్ ఛాన్సెస్ కూడా మిస్ అయ్యాను. కానీ అవన్నీ మిస్ అయ్యానని ఎప్పుడూ బాధపడటం లేదు. ఆ తరువాత నా పని నచ్చితే నన్ను పిలుస్తారు అని అనుకున్నాను, అని చెప్పింది అనసూయ. ఒకవేళ ఆ రకంగా హీరోయిన్ ఛాన్సెస్ వస్తాయి అంటే మాత్రం అవి నాకు అవసరం లేదు అని ఖరాకండిగా చెప్పేసింది అనసూయ. దర్శకుడు సుకుమార్ 'ఆర్య 2' తనకి ఆఫర్ ఇచ్చారని, అయితే అది ఎటువంటి పాత్ర అనేది తనకి తెలియదని చెప్పింది అనసూయ.

# అది నకిలీ అరెస్టు

## - ఒక పోస్టుతో కేసు నమోదు



ఉర్ఫీ జావేద్ పరిచయం అక్కర్లేని పేరు. వింత డ్రెస్సులు, విచిత్ర వేషధారణతో నిత్యం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటుంది. తాజాగా ఈ సోషల్ మీడియా స్టార్ ఓ వీడియో పోస్టు చేసి చిక్కుల్లో పడింది. ఏకంగా ముంబై పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఇంతకీ ఆ వీడియో ఏంటంటే..? ఉర్ఫీ జావేద్‌ను పోలీసులు అరెస్ట్ చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. ఓ కేఫ్‌లో ఉర్ఫీని ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్తున్నట్లు ఉంది. నన్నెందుకు అరెస్ట్ చేస్తున్నారు..? అని ఉర్ఫీ ప్రశ్నించగా.. 'ఇంత చిన్న చిన్న బట్టలు వేసుకుని ఎవరైనా తిరుగుతారా..?' అంటూ పోలీసులు సమాధానమిస్తారు. ఇందుకు సంబంధించిన వీడియో బాగా వైరల్ అయింది. నెటిజన్లు దీనికే అరెస్ట్ చేస్తారా..? అంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. దీనిపై ముంబై పోలీసులు స్పందించడంతో చివరికి వీడియో వెనుక ఉన్న అసలు నిజం బైటపడింది. అది ఫేక్ వీడియో అని తేలింది. అందులో ఉన్న పోలీసులు కూడా ఫేక్ అని స్పష్టమైంది. మరోవైపు ఈ ఘటనకు ముంబై పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఉర్ఫీతోపాటు, వీడియోలో ఉన్న వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేశారు. పబ్లిసిటీ కోసం ఇలా చట్టంతో ఆటలాడటం మంచిదికాదని అన్నారు. ఈ వీడియోలో పోలీస్ యూనిఫాం, సింబల్స్‌ను దుర్వినియోగపరిచినందుకు గానూ వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. వారిపై ఓషివారా పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ 171, 419, 500, 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న నూతన దంపతులు

వరుణ్ తేజ్ , లావణ్య త్రిపాఠిలు ఇటలీలో వివాహం చేసుకున్నాక శనివారం హైదరాబాదు చేరుకున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి లకి హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అభిమానులు పూల వర్షం కురిపించారు. ఈ ఇద్దరితో పాటు మొత్తం మెగా కుటుంబ సభ్యులు అందరూ హైదరాబాదు చేరుకున్నారు. వీళ్లందరికన్నా ఒకరోజు ముందుగానే పవన్ కళ్యాణ్ హైదరాబాదు చేరుకున్నారు. అలాగే అల్లు అర్జున్ దంపతులు కూడా ముందుగానే వచ్చేసారు. కాగా మిగలిన శనివారం మెగా కుటుంబ సభ్యులు అందరూ హైదరాబాదు చేరుకున్నారు. నటుడు నితిన్, అతని భార్య కూడా వరుణ్ తేజ్, లావణ్యల వివాహానికి హాజరైన సంగతి తెలిసిందే. వాళ్ళు కూడా హైదరాబాదు చేరుకున్నారు. అలాగే చిరంజీవి, నాగబాబు , చిరంజీవి కుమార్తెలు, నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల, అందరూ హైదరాబాదు చేరుకున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలు మణికొండలోని వారి స్వగృహానికి చేరుకున్నారు. నవంబర్ 5వ తేదీన హైదరాబాదులో పరిశ్రమలోని అతిథిల కోసం రెసెప్షన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రామ్ చరణ్, ఉపాసన తమ పాపతో హైదరాబాదు చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో మెగా కుటుంబ సభ్యులు వచ్చిన ఫోటోలు, వీడియోలు ఇప్పుడు సాంఘిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



## ఆ పెళ్లి కొడుకును మీరే వెతికిపెట్టండి



కొన్ని రోజుల క్రితం సైమా 2023 అవార్డుల వేడుకల నుండి ఒక వీడియో వైరల్ అయింది తెలుసు కదా. అందులో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఉత్తమనటి అవార్డును 'సీతారామం'లో నటించిన మృణాల్ ఠాకూర్‌కి బహుకరించారు.

ఈ సందర్భంగా అల్లు అరవింద్, మృణాల్‌ని ఆశీర్వదించారు. ఇంతకు ముందు నేను ఒక హీరోయిన్ (లావణ్య త్రిపాఠి)కి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపో అని ఆశీర్వదిస్తే, ఆ అమ్మాయి మా కుటుంబ సభ్యుడినే చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపొయింది. మృణాల్ ఠాకూర్ కి కూడా అలాంటి బ్లెస్సింగ్స్ ఇచ్చారు అల్లు అరవింద్. అప్పట్లో ఆ వీడియో బాగా వైరల్ అయింది. అయితే ఈ బ్లెస్సింగ్ ఒక పుకారులా వ్యాపించి మృణాల్ ఠాకూర్ ఒక తెలుగు అబ్బాయిని పెళ్లి చేసేసుకుంది అనేంత వరకు వెళ్ళింది.

ఇంకేముంది, మృణాల్ ని తన బంధువులు, ఆమె టీములో వాళ్ళు, డిజైనర్స్, స్నేహితులు ఇలా అందరూ ఆమెని అడుగుతూ ఉన్నారట. తెలుగు అబ్బాయిని చూసుకున్నావా? మాకు చెప్పలేదు అని. ఇక వాళ్ళకోసం ఇంత ఇన్స్టాగ్రామ్ లో ఒక మెసేజ్ పెట్టేసింది. "నేను ఒక తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకున్నాను అని ఒక పుకారు వచ్చింది. కానీ సారీ నేను చేసుకోలేదు, అదంతా వట్టి పుకారు మాత్రమే. నాకు కేవలం ఆశీర్వాదం మాత్రమే లభించింది.

ఈ పుకారు విని సరదాగా నవ్వుకున్నాను. త్వరలో పెళ్లి జరుగుతుంది, మీరే పెళ్ళికొడుకుని వెతికి పెట్టండి, లొకేషన్ కూడా నాకు షేర్ చెయ్యండి," అంటూ ఒక సరదా స్టోరీ పోస్ట్ చేసింది మృణాల్. మృణాల్ ఠాకూర్ కెరీర్ పరంగా ప్రస్తుతం నానితో 'హాయ్ నాన్న' సినిమా ప్రచారం చేస్తోంది. ఈ సినిమా డిసెంబర్ 7న విడుదలకి సిద్ధంగా వుంది. ఈ సినిమా ప్రచారాలు ఎప్పుడో మొదలెట్టేసారు నాని, మృణాల్ ఇద్దరూ ఈ సినిమాని ప్రచారం చేస్తున్నారు. మృణాల్ ఇంకో సినిమా 'ఫ్యామిలీ స్టార్' విజయ్ దేవరకొండతో చేస్తోంది. దానికి పరశురామ్ పెట్ల దర్శకుడు.

## డిసెంబర్ 15న తెలుగు, తమిళ భాషల్లో వైభవ్, పార్వతి నాయర్ జంటగా నటించిన 'ఆలంబన' విడుదల

యువ కథానాయకుడు, సీనియర్ దర్శకుడు కోదండ రామిరెడ్డి తనయుడు వైభవ నటించిన తాజా సినిమా 'ఆలంబన'. ఆయన సరసన పార్వతి నాయర్ కథానాయికగా నటించారు. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషించారు. పారి కె విజయ్ దర్శకత్వం వహించారు. కోటపాడి రాజేష్ సమర్పణలో కేజేఆర్ స్టూడియోస్, కౌస్తుభ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. గంగ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తోంది. డిసెంబర్ 15న తెలుగు, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు .'ఆలంబన' కథ విషయానికి వస్తే... హీరో అపర కుబేరుల ఇంట్లో జన్మిస్తాడు. కానీ, దురదృష్టవశాత్తు వాళ్ళ కుటుంబం ఆస్తి అంతటినీ కోల్పోతుంది. రాజభవనం లాంటి ఇంటి నుంచి నడిరోడ్డు మీదకు కట్టు బట్టలతో వచ్చేస్తారు. అటువంటి పరిస్థితులో ఓ శుభ ముహూర్తంలో హీరో జీవితంలోకి జీని అడుగు పెడతాడు. ఆ తర్వాత ఏమైంది? తనకు ఎదురైన పరిస్థితులను జీనీ ఏ విధంగా ఎదుర్కొన్నాడు? అనేది వెండితెరపై చూడాలి."ప్రేక్షకులకు వినోదం అందించే చిత్రమిది. హీరోకి, వాళ్ళ కుటుంబానికి ఎదురయ్యే పరిస్థితులు కడుపుబ్బా నవ్విస్తాయి. వినోదంతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథ కూడా ఉంది. హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ కథ, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి" అని చిత్ర బృందం పేర్కొంది.వైభవ్, పార్వతి నాయర్ జంటగా నటించిన ఈ సినిమాలో మురళీ శర్మ, మునీష్ కాంత్, దిండిగల్ ఐ లియోని, పాండియరాజన్, ఆనందరాజ్, కబీర్ సింగ్, కాళీ వెంకట్, రోబో శంకర్ ఇతర ప్రధాన తారాగణం.

# మీడియా అంటేనే వణికిపోతున్న అభ్యర్థులు

- ప్రెస్ మీట్ లు అంటేనే తలలు పట్టుకుంటున్న నేతలు
- వందల మంది రిపోర్టర్లను చూసి ఖంగుతింటున్న అభ్యర్థులు
- ప్యాకేజీల పేరు వింటేనే అభ్యర్థుల గుండె గుబేల్
- ప్యాకేజీ ఇస్తావా.? యాంటీ వార్తలు రాయాలా.?
- ప్రచార కార్యకర్తల భోజనాలకే దిక్కులేదు, ప్యాకేజీలా.?
- చిన్న చిన్న ఖర్చులకే వెనుకాడుతున్న అభ్యర్థులు
- పార్టీ ఫండ్ ఖర్చులకా.? వాళ్ళ జేబులోకా.?




**(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)**

తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైంది. ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి బీ.ఎస్.పి పార్టీలు బరిలో ఉన్నాయి. అయితే అభ్యర్థులు మాత్రం గెలుపు పై ఎవరు ధీమాతో లేకపోవడం విచిత్రంగా మారింది. ఇక జర్నలిస్టుల పరిస్థితి చూస్తే మరి దారుణంగా మారింది గతంలో ఓ పది పేపర్లు, పది చానల్స్ వరకు ఉండేవి ఇప్పుడు డిజిటల్ మీడియా పేరుతో యూట్యూబ్ ఛానల్ పుట్టగోడుగుల్లా పుట్టుకొచ్చాయి. దానితోపాటు ప్రింట్ మీడియాలో ఆర్ఎన్ఐ ఉన్న పేపర్లు, లేని పేపర్లు భారీగా ఉన్నాయి. వాస్తవానికి వార్తలు రాయడానికి రాని వారు కూడా ఈ రోజుల్లో రిపోర్టర్లుగా చాలామంది చలామణి అవుతున్నారు. అభ్యర్థులు గత 5 సంవత్సరాల కింద పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ప్రెస్ మీట్ లు పెట్టడం జరుగుతుంది. దానితో అక్కడికి వచ్చే రిపోర్టర్లను చూసి అభ్యర్థుల గుండె గూబేలు మంటుంది. దాదాపు 200 పైనే రిపోర్టర్ల మంటూ ప్రెస్ మీట్లకు రావడంతో అభ్యర్థులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతమందికి డబ్బు ఎలా సదరాలి భోజనాల ఏర్పాట్లు ఎలా చేయాలి అంటూ లోలోపల మదన పడుతున్నారు. తమ కార్యకర్తలకి, ప్రచారానికి వచ్చిన ప్రజలకే భోజనాలు పెట్టలేక ఆకలి మంటలతో చంపుతున్నారు దానికి తోడు రిపోర్టర్లు వందల సంఖ్యలో రావడంతో కంగు తింటున్నారు. ఒక్కొక్క నాయకుని వద్ద భోజనాల కోసం కార్యకర్తలు, రిపోర్టర్లు యుద్ధాలు చేసే పరిస్థితి దాపురించింది. జర్నలిజం రాని వాళ్లు కూడా రిపోర్టర్ల మంటూ మైకులు పట్టుకొని, పేపర్ల ఐడి కార్డులు పెట్టుకొని పరుగో పరుగు అంటూ ఎక్కడ ప్రెస్ మీట్ లు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. లెక్కకు మించి రావడంతో అభ్యర్థుల సైతం దండాలు పెట్టి సైలెంట్ గా వెళ్ళిపోతున్నారు. ఒకింత చెప్పాలంటే మీడియా, రిపోర్టర్లు, చానళ్లు అంటేనే అభ్యర్థులు జంకుకునే పరిస్థితి ఏర్పడింది. ఏ ఒక్కరిని కాదన్నా వాళ్ల కోసం ఎలాంటి నెగిటివ్ వార్త వస్తుందో అన్న భయాందోళనలతో అభ్యర్థులు మానసికంగా కుంగిపోతున్నారు. దశాబ్ద కాలం పాలించిన బీఆర్ఎస్ నాయకులు కూడా ఖర్చుకు భయపడి మీడియాను రిపోర్టర్లను దగ్గరికి రానీయడం లేదు. ఇక కాంగ్రెస్, బిజెపి నాయకుల పరిస్థితి మరి దారుణంగా మారింది.

## మీడియా ప్యాకేజీల సంగతేమిటి.?

ఎన్నికలు అనగానే మీడియా సంస్థల యజమాన్యాలకు పండగే పండగ. ఇక పెద్ద పత్రికలంటూ చిన్న పత్రికలంటూ రెండు విభాగాలుగా విభజిస్తారు. ప్రజా సమస్యను రాయడంలో మాత్రం పెద్ద పత్రికలు చిన్న పత్రికలు అంటూ తేడా ఉండదు. కానీ ఎన్నికల ముందు అభ్యర్థుల వద్ద ప్యాకేజీల కోసం మాది పెద్ద పత్రిక మా సర్కులేషన్ ఇంత అంత అంటూ అభ్యర్థులను ఓ రకంగా లొంగదీసుకుంటారు. అభ్యర్థులు కూడా పెద్ద పేపర్లు అనగానే గొర్రెల తల ఊపుతారు. కానీ వాస్తవాలను రాసే దమ్ము ధైర్యం చిన్న పత్రికలకు ఉంటుందన్న వాస్తవాలను గ్రహించరు. నియోజకవర్గాలలో పనిచేసే రిపోర్టర్ల పరిస్థితి మరి దారుణంగా మారింది. మీ ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీ ఫండ్ భారీగానే వస్తుంది కాబట్టి వారి నుండి ప్యాకేజీలు మాట్లాడి తీసుకురండి ఇవ్వకుంటే వ్యతిరేకంగా రాయండి అంటూ హుకుమ్ జారీ చేస్తారు. ఇవ్వకుంటే అభ్యర్థుల వ్యతిరేక వార్తలు రాయాల్సిందే లేకుంటే రిపోర్టర్లను తొలగిస్తారు. దానితో ఇటు వ్యతిరేక వార్తలు రాయలేక అటు యజమాన్యాల ఒత్తిడి తట్టుకోలేక రిపోర్టర్లు మానసిక ఆవేదన చెందుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులు చాలా వరకు పిసినారులుగా వ్యవహరిస్తూ ఉండడంతో రిపోర్టర్ల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. కొంతమంది అభ్యర్థులు ప్రచారానికి తీసుకువెళ్లిన ప్రజలకు భోజనాలు కూడా సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడం జరుగుతోంది. ఏది ఏమైనా ఈ అసెంబ్లీ ఎన్నికలు మాత్రం మీడియాకు, రిపోర్టర్లకు గడ్డుకాలంగా మారాయి.



## బెడిసికొడుతున్న కేసీఆర్ వ్యూహాలు

# ఆందోళనలో పార్టీ శ్రేణులు

- కేసీఆర్ ఎత్తులు పారడం లేదా.?
- కేటిఆర్ వ్యాక్యల వల్ల సెటిలర్స్ దూరమయ్యారా.?
- కేసీఆర్ పై నాయకుల ఆశలు సన్నగిల్లుతున్నాయా.?
- ప్రత్యర్థులకు హైపునిస్తు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చేయడంలో కేసీఆర్ చిత్తు
- మ్యాజిక్ ఫిగర్ కాదు డిపాజిట్లు దక్కితే చాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యూహాలు ప్రత్యర్థులకు అంతుపట్టని విధంగా ఉంటాయి. ఒకటి మిస్ అయితే వెంటనే మరోకటి రెడీ చేస్తారు. గత రెండు ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంటుతో నెట్టుకొచ్చిన కేసీఆర్ ఈ సారి తన రూట్ కాస్తా మార్చుకున్నారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారిన తర్వాత ప్రాంతీయతత్వం పనిచేయదనే అంచనాకు వచ్చిన కేసీఆర్ ప్రత్యర్థులను పెంచుకుంటు పోయారు. ఇలా చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలుతాయని భావించారు. నిజానికి ఇండియన్ పాలిటిక్స్ లో ఇదో సక్సెస్ ఫార్ములా. అయితే నిన్న మొన్నటి వరకు తెలంగాణలో ఈ వ్యూహం వర్క్ అవుట్ అవుతుందని గులాబీదళం భావించింది. అందుకే కేసీఆర్ కూడా కాంగ్రెస్, బీజేపీలు బ్యాలెన్స్ డ్ గా ఉండేలా మేనేజ్ చేస్తు వచ్చారు. అప్పుడప్పుడూ షర్మిలను కూడా కావాలనే గులాబీదళం హైప్ చేస్తు వచ్చింది. దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలుతాయి మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అనుకున్నారు.కాని తామొకటి తలిస్తే దైవమొకటి తలచినట్టు కేసీఆర్ వ్యూహాలు పటాపంచలు అయ్యాయి. బీజేపీ స్వయంకృతాపరాదంతో రేసులో వెనకపడిపోయింది. ఇప్పటికే కొందరు బీజేపీ నేతలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. మరికొంత మంది కూడా గాంధీభవన్ వైపు చూస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ ఎన్నికలు క్లియర్ గా బీఆర్ఎస్ వెర్సెస్ కాంగ్రెస్ గా జరుగుతాయని సర్వేలతో పాటు రాజకీయ పండితులు కూడా చెబుతున్నారు. తెలంగాణలో చిన్నా చితకా పార్టీలు చాలానే ఉన్నాయి. కమ్యూనిస్టులు, వైఎస్ఆర్టీపీ, కోదండరాం టీజేఎస్ ఇలా ప్రతీ ఒక్కరు ఈసారి రేసులో ఉంటారని కేసీఆర్ భావించారు. చెరో ఒకటి, రెండు శాతం ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంక్ చీల్చినను మినిమం మ్యాజిక్ ఫిగర్ గ్యారెంటీ అని బీఆర్ఎస్ నేతలే కాదు పొలిటికల్ అనలిస్టులు కూడా అనుకున్నారు. కానీ సీన్ మొత్తం రివర్స్ అయింది. రోజు రోజుకీ కాంగ్రెస్ కు మద్దతు పెరుగుతోంది. రేవంత్, కోదండరాం మధ్య చర్చలు ఫలించాయి. ఈ ఎన్నికల్లో టీజేఎస్ పోటీ చేయదని ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలిందనే చెప్పాలి. దీని నుంచి కోలుకోకముందే ప్రగతిభవన్ లో ప్రకంపనలు వచ్చే ప్రకటనను వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల ఇచ్చారు. తాము కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. కేసీఆర్ ను ఓడించాలంటే ప్రభుత్వ వ్యతిరేక ఓట్ బ్యాంక్ చీలకూడదని ఆమె చెప్పారు. అందుకే పోటీ నుంచి తప్పుకుంటున్నామని అన్నారు. ఇక కమ్యూనిస్టులతో కూడా చర్చలు పూర్తికాలేదని రేవంత్ ప్రకటించారు. అంటే కామ్రెడ్లను కూడా ఏదో రకంగా ఒప్పించే వ్యూహం గాంధీ భవన్లో రచిస్తున్నారని తెలుస్తోంది. అదే జరిగితే కేసీఆర్ హ్యాట్రిక్ ఆశలు మరింత సన్నగిల్లడం ఖాయం. టీడీపీ అనుకూల ఓటర్ల కూడా ఈసారి కేసీఆర్ కు షాక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత మంత్రి కేటీఆర్ కామెంట్స్ సెటిలర్స్ ని బాధించినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. టీడీపీకి తెలంగాణలో ఇంకా ఓట్ బ్యాంక్ ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో కింగ్ మేకర్ పాత్ర కూడా పోషిస్తుంది. అందుకే టీడీపీ అనుకూల ఓటర్ల కోసం అన్ని పార్టీలు తెగ ఆరాట పడుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్ తో సెటిలర్స్ బీఆర్ఎస్ కు వ్యతిరేకమయ్యారు. బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయడమే కరెక్ట్ అనే అభిప్రాయానికి బాబు మద్దతు దారులు వచ్చారని తెలుస్తోంది. రెండు సార్లు వరుసగా గెలిచిన బీఆర్ఎస్ పై ప్రజల్లో సహజంగానే వ్యతిరేకత ఉంటుంది. దీనికి తోడు గులాబీదళం వ్యూహాలు కూడా బెడిసి కొడుతుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ మొదలైనట్టు కనిపిస్తోంది. ఈసారి బీఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదు అన్నట్లుగా ఎమ్మెల్యే అభ్యర్థులలో ఆందోళన కనిపిస్తోంది

### హంగర్గా గ్రామం నుంచి జోరుగా

# మొరం త్రవ్వకాలు



**పోతంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గ గ్రామం నుంచి అభివృద్ధి పనుల పేరుతో జోరుగా మొరం త్రవ్వకాలు చేస్తూ వాటిని విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ప్రతిరోజు మొరం త్రవ్వకలు జోరుగా జరుగుతున్నప్పటికీ అటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు ముందుగానే అంతర్గత ఒప్పందాలు చేసుకొని మొరంతోవ్వకాలకు సై అన్నట్లు అందుకోసమే చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## వారం రోజులుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై లైట్లు లేవు సెక్యూరిటీ గార్డ్ లేరు

- అంధకారంలో తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్
- లైట్లు లేక మందుబాబులకు సిట్టింగ్ అడ్డాగా మారిన వైనం





**తార్నాక (ప్రశ్న న్యూస్)** ఎన్నికలవేళ అధికారులు ప్రజల సమస్యలను ఎక్కడికి అక్కడే గాలికి వదిలేశారు. సాధారణ విధులకు గుడ్ బై చెప్పేసి ఎన్నికల డ్యూటీ అంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారు. తార్నాక నుండి లాలాపేట కు వెళ్లే అర్హదారిపై ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పైన లైట్లు రాకపోవడం సెక్యూరిటీ లేకపోవడంతో గత వారం రోజుల నుండి పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి ఇదే అదనుగా మందు బాబులకు సిట్టింగ్ అడ్డాగా మారిందని పాదాచార్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుండి ఈ సమస్య ఉన్న అధికారులు తీర్చడం లేదని ఫోన్ చేస్తే ఎత్తడం లేదని ఒకవేళ ఎత్తిన ఎన్నికల డ్యూటీ అంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారుల స్పందించి సాధారణ పరిపాలన కొనసాగించే ప్రజల సమస్యలు తీర్చే విధంగా చూడాలని కోరుతున్నారు.

## తిరుమల చేరుకున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి



తిరుమల (ప్రశ్న న్యూస్) శ్రీవారి దర్శనార్థం శనివారం తిరుమలకు విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చిత్రంలో ఈవో ఎవి ధర్మారెడ్డి ఉన్నారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588